


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 108 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 17 ఏప్రిల్ 2025 | వెల : 2-00


# అవసరాలు తీర్చండి



- నేడు మీరు సాయం చేస్తే.. రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటాం
- స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వండి
- అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరిన సీఎం చంద్రబాబు
- దృఢమైన నిర్ణయాలతో, ఉత్తమ పాలసీలతో పాలన సాగిస్తూ సమస్యలను అధిగమిస్తున్నాం
- రాజధాని లేకపోవడం వల్ల రెవెన్యూ జనరేషన్‌కు అనేక సమస్యలు ఉన్నాయి

**స్వర్ణసాగరం అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం 10 నెలలుగా తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానాల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించామని సీఎం అన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని... దృఢమైన నిర్ణయాలతో, ఉత్తమ పాలసీలతో పాలన సాగిస్తూ సమస్యలను అధిగమిస్తున్నా మని సీఎం అన్నారు. రాజధాని లేకపోవడం వల్ల రెవెన్యూ జనరేషన్‌కు అనేక సమస్యలు ఉన్నాయని సీఎం వివరించారు. ఈ కారణంగానే ప్రజల భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేపట్టామని రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాష్ట్ర పర్యటనకు - మిగతా3లో



## రెండు రకాల గుర్రాలు..
## గుజరాత్‌లో కాంగ్రెస్ వ్యూహంపై రాహుల్

- కాంగ్రెస్ పార్టీ నైతికస్థైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్నప్పటికీ రాష్ట్రంలో వాళ్లను (బీజేపీ) ఓడిస్తాం
- పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తాం
- ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటం
- ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసు

# ఏపీ రాజ్యసభ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల

విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ

మే 9న పోలింగ్




**స్వర్ణసాగరం అమరావతి**

ఏపీలో ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ ఎంపీ స్థానానికి ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న ఈ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించను న్నట్లు ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 22న నోటిఫికేషన్ జారీ చేస్తారు. 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 30న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. మే 2 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. మే 9న ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ఉంటుంది. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్లు లెక్కిస్తారు. 13వ తేదీలోపు ఈఎన్నికల ప్రక్రియ పూర్తికానుంది.

## రాజధానిలో టవర్ల నిర్మాణానికి టెండర్ల ఆహ్వానం



**స్వర్ణసాగరం అమరావతి**

రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది. సచివాలయానికి 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది సీఆర్డీఏ. హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ.1,126 కోట్లకు టెండర్‌లను ఆహ్వానించింది. అలాగే సచివాలయం 1, 2 టవర్ల కోసం రూ.1,897 కోట్లకు, సచివాలయం 3, 4 టవర్ల కోసం రూ.1,664 కోట్లతో టెండర్లు జారీ చేసింది. మొత్తం 5 టవర్లను రూ.4,668 కోట్ల వ్యయంతో చేపట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. మే 1న సచివాలయ, హెచ్?వోడీ టవర్లకు టెక్నికల్ బిడ్లను సీఆర్డీఏ తెరువనుంది. సచివాలయంలో ఉండే హెచ్‌వోడీలకు సంబంధించి 45 అంతస్థులతో ఒక టవర్ నిర్మాణం, మిగతా టవర్లు 40 అంతస్థులతో నిర్మాణం జరుగనుంది. ఈ సచివాలయం టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్టక్చర్‌తో నిర్మించాలని సీఆర్డీఏ టెండర్ షెడ్యూల్‌లో పేర్కొంది.



## సీఎన్‌జీ ఆటోలపై నిషేధం!

- సీఎన్‌జీ ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలతో భర్తీ చేయనున్నారనే వార్తలు
- సీఎన్‌జీతో నడిచే ఆటోరిక్షాలపై నిషేధం విధిస్తామన్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు
- ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా ఢిల్లీ సర్కార్ పనిచేస్తోంది
- త్వరలోనే 'ఈవీ పాలసీ 2.0'ను తీసుకురావడానికి సన్నద్ధం

## రాష్ట్రాలకు పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వాలి



- రాష్ట్ర పర్యటనలో ఆ సంఘ ప్రతినిధులను కలిసిన మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.
- ఆర్థిక సంఘానికి పార్టీ తరపున విజ్ఞప్తి చేశాం
- ఒంద్రం నుంచి రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటా గురించి ప్రస్తావించాం
- ఆర్థిక సంఘంలో డాక్టర్ వైవీ రెడ్డి ఉన్నప్పుడు రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పన్నుల వాటాను తొలిసారిగా 32 శాతం నుంచి 42 శాతం వరకు పెంచుతూ సిఫార్సు


**స్వర్ణసాగరం విజయవాడ:**

రాష్ట్రాలకు పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వాలని 16వ ఆర్థిక సంఘానికి వైఎస్సార్‌సీపీ విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర పర్యటనలో ఆ సంఘ ప్రతినిధులను కలిసిన మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన అక్కడే మీడియాతో మాట్లాడారు. పన్నుల వాటా లెక్కకు 2011 జనాభా లెక్కల పరిగణన 1971 తర్వాత పలు రాష్ట్రాలలో జనాభా తగ్గింది. ఇప్పుడు ఆయా రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోంది. కాబట్టి పన్నుల వాటాలో ప్రత్యేక బోనస్ కూడా ఇవ్వాలని ఆర్థిక సంఘానికి బుగ్గన నివేదించారు. పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వాలి: 16వ ఆర్థిక సంఘానికి పార్టీ తరపున విజ్ఞప్తి చేశాం. కేంద్రం నుంచి రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటా గురించి ప్రస్తావించాం. 14వ ఆర్థిక సంఘంలో - మిగతా3లో



## వక్ఫ్ చట్టంపై మధ్యంతర ఉత్తర్వులు

- కేంద్రం ప్రభుత్వంతో పాటు ప్రతివాదులకు కోర్టు నోటీసులు జారీ



## గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు చిన్నారులు దుర్మరణం

- బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలో ఘటన
- ఇంట్లో వంట చేస్తూ తల్లి బయటికి వెళ్లిన సమయంలో మంటలు సిలిండర్‌కు అంటుకుని పేలుడు సంభవించినట్లు ప్రాథమిక విచారణ

## మే 1 నుంచి 15 బ్యాంకుల విలీనం




- దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో మే ఒకటి నుంచి ఒక రాష్ట్రం ఒక ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు అనే విధానం అమలు
- తాజాగా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదన ప్రకారం 11 రాష్ట్రాలలో 15 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విలీనం కోసం ఒక నోటిఫికేషను విడుదల
- ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఏకీకరణలో ఈ విలీనం నాలుగవ దశ అని తెలుస్తుంది

# ట్రంప్ ఎఫెక్ట్...
# మేకిన్ ఇండియాకు లైఫ్

**ముంబై :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌విధిస్తున్న కొత్త సుంకాలతో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమైంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ కూడా కుప్ప కూలే పరిస్థితి వచ్చింది. ఈ నేపథ్యంలో ట్రంప్ సుంకాల అమలును మూడు నెలలు వాయిదా వేశారు. అయితే చైనాపై మాత్రం సుంకాలు కొనసాగుతాయని ప్రకటించారు. ఇదే ఇప్పుడు భారత తయారీ రంగానికి బూస్ట్‌గా మారింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన కొత్త సుంకాలు (టారిఫ్‌లు) చైనా ఉత్పత్తులపై భారీగా ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత తయారీ రంగానికి అనూహ్యమైన అవకాశాలు ఏర్పడుతున్నాయి. చైనాపై అధిక సుంకాలతో పోలిస్తే, భారత్‌పై సాపేక్షంగా తక్కువ సుంకాలు విధించడం ద్వారా భారత్‌కు ట్రంప్ ఒక రకంగా గొప్ప రాజకీయ, ఆర్థిక అవకాశాన్ని అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని భారత్‌సద్వినియోగం చేసుకుంటే, తయారీ రంగంలో చైనాకు గట్టి పోటీ ఇచ్చే స్థాయికి చేరే అవకాశం ఉంది.ఇటీవల ఒకే రోజు మూడు కార్గో విమానాలు భారత్‌లో తయారైన ఐఫోన్‌లతో అమెరికాకు బయలుదేరిన వార్త దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించింది. ట్రంప్ కొత్త సుంకాలు అమల్లోకి రాకముందే ఈ ఉత్పత్తులను అమెరికాకు చేర్చేందుకు ఆపిల్ సంస్థ వేగంగా వ్యవహరించింది. గత కొన్ని సంవత్సరాలుగా భారత్‌లో ఐఫోన్‌ల తయారీని ఆపిల్ విస్తరిస్తోంది. ప్రస్తుతం, ఆపిల్ ఉత్పత్తిలో 10?15% భారత్‌లో జరుగుతోంది, మరియు దీనిని 2025 నాటికి 25%కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది.చైనాపై 104% సుంకాలు విధించిన ట్రంప్, భారత్‌పై కేవలం 26% సుంకాలు నిర్ణయించారు. దీనివల్ల చైనాలో తయారైన ఐఫోన్‌లతో పోలిస్తే, భారత్‌లో ఉత్పత్తి చేసిన ఐఫోన్‌లు అమెరికా మార్కెట్‌లో ధర పరంగా గణనీయంగా పోటీదారుగా నిలుస్తాయి. ఒక ఐఫోన్ తయారీ ఖర్చు 450 డాలర్లు అనుకుంటే, చైనాలో ఉత్పత్తి చేస్తే సుంకాలతో కలిపి అమెరికాలో దాని ధర 918 డాలర్లకు చేరుతుంది, అయితే భారత్‌లో తయారైనది కేవలం 567 డాలర్లకే అందుబాటులో ఉంటుంది. ఈ ధరల వ్యత్యాసం ఆపిల్‌ను భారత్‌లో ఉత్పత్తిని విస్తరించేలా ప్రోత్సహిస్తోంది.చైనా?అమెరికా మధ్య వాణిజ్య యుద్ధం రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఇరు దేశాలు ఒకరిపై ఒకరు అధిక సుంకాలు విధిస్తూ, వాణిజ్య ఆంక్షలను కఠినతరం చేస్తున్నాయి. ఈ పరిస్థితి చైనా ఉత్పత్తులకు అమెరికా మార్కెట్‌లో డిమాండ్‌ను గణనీయంగా తగ్గిస్తోంది. ఈ ఖాళీని భర్తీ చేయడానికి భారత్ అనువైన గమ్యస్థానంగా మారుతోంది.కరోనా మహమ్మారి తర్వాత, చైనాపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలు 'చైనా+1' వ్యూహాన్ని అనుసరించాయి. ఈ వ్యూహంలో భాగంగా, భారత్‌లో తమ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపాయి. అయితే, ఊహించిన స్థాయిలో ఈ అవకాశాలను భారత్ సద్వినియోగం చేసుకోలేకపోయిందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇప్పుడు, ట్రంప్ సుంకాల విధానం ద్వారా భారత్‌కు కొత్త అవకాశాలు తలుపులు తెరుస్తోంది. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఆటోమొబైల్ భాగాలు, మరియు ఇతర తయారీ రంగాల్లో భారత్ ఈ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు. ట్రంప్ సుంకాలు భారత్‌కు అవకాశాలను తెచ్చిపెట్టినప్పటికీ, కొన్ని సవాళ్లు కూడా ఎదురవుతాయి. భారత్‌పై విధించిన 26% సుంకాలు, చైనాతో పోలిస్తే తక్కువైనప్పటికీ, ఇతర ఆసియా దేశాలైన జపాన్(24%) మరియు దక్షిణ కొరియా (25%)తో పోలిస్తే ఇది ఎక్కువే. ఈ సుంకాలు భారత ఎగుమతులపై కొంత ప్రభావం చూపవచ్చు, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ఆభరణాలు, మరియు ఇంజనీరింగ్ వస్తువుల వంటి రంగాల్లో. అయినప్పటికీ, భారత్‌కు ప్రస్తుతం ఉన్న సాపేక్ష ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకోవడానికి కొన్ని కీలక చర్యలు అవసరం.



మౌలిక సదుపాయాల అభివృద్ధి: తయారీ కేంద్రాల స్థాపనకు అనువైన లాజిస్టిక్స్, విద్యుత్ సరఫరా, మరియు రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలి.
వ్యాపార సౌలభ్యం: విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు బిజినెస్ ఈజ్ ఆఫ్ డూయింగ్‌ను మెరుగుపరచడం ద్వారా, అడ్మినిస్ట్రేటివ్ ఆటంకాలను తగ్గించాలి.
ప్రోత్సాహకాల విస్తరణ: ప్రస్తుతం ఉన్న ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకాలను మరింత విస్తరించి, ఎక్కువ రంగాలను చేర్చాలి.
**నైపుణ్య శిక్షణ:** తయారీ రంగంలో అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు శిక్షణా కార్యక్రమాలను బలోపేతం చేయాలి.
భారత ప్రభుత్వం చొరవ: ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో భారత ప్రభుత్వం చొరవ కీలక పాత్ర పోషిస్తుంది. గతంలో చైనా+1 వ్యూహంలో భాగంగా వచ్చిన అవకాశాలను పూర్తిగా వినియోగించుకోలేకపోయిన నేపథ్యంలో, ఇప్పుడు తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తును నిర్ణయిస్తాయి. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలను వేగవంతం చేయడం, విదేశీ సంస్థలకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను అందించడం, మరియు దేశీయ తయారీ సామర్థ్యాన్ని పెంచడం వంటి చర్యలు అత్యవసరం. అదే సమయంలో, చైనా ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా భారత్‌ను ఎంచుకునే సంస్థలు, దీర్ఘకాలికంగా ఇక్కడే పెట్టుబడులు పెట్టేలా చూడాలి. ఇందుకోసం, భారత్ తన ఆర్థిక విధానాలలో స్థిరత్వాన్ని కొనసాగించాలి. తద్వారా భారత్ తయారీ రంగంలో కొత్త శకాన్ని ప్రారంభించవచ్చు.

# వక్ఫ్ చట్టంపై మధ్యంతర ఉత్తర్వులు ఇస్తాం

కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ ప్రారంభించింది. అయితే, వక్ఫ్ చట్టంపై స్టే విధించేందుకు నిరాకరించిన ధర్మాసనం.. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను చేర్చడం, వక్ఫ్ ఆస్తులపై వివాదంపై కలెక్టర్లకు అధికారాలు, కోర్టులు వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను డీ నోటిఫై చేయడం తదితర కీలక నిబంధనలపై సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించింది. ఈ సందర్భంగా కేంద్రం ప్రభుత్వంతో పాటు ప్రతివాదులకు కోర్టు నోటీసులు జారీ చేస్తూ విచారణను గురువారం మధ్యాహ్నం 2 గంటలకు విచారణ వాయిదా వేసింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలకు సమాధానం ఇవ్వాలని సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ కన్నా, జస్టిస్ పీవీ సంజయ్‌కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌తో కూడిన ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆదేశించింది. ఈ వివాదంపై దాఖలైన పలు పిటిషన్లపై రేపు మధ్యంతర తీర్పును ఇవ్వనున్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్న వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరుపుతూ.. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. వక్ఫ్ బోర్డులో తరహాలో ముస్లింలను హిందూ ట్రస్ట్‌లో భాగం చేయడానికి అనుమతించడానికి సిద్ధంగా ఉన్నారా? అని కేంద్రాన్ని నిలదీసింది. వందల ఏళ్ల నాటి వక్ఫ్ ఆస్తులకు ఇప్పుడు పత్రాలు ఎక్కడి నుంచి



వస్తాయని ప్రశ్నించింది. సుదీర్ఘకాలంగా ముస్లిం కార్యక్రమాలకు వాడుతున్న (వక్ఫ్ బై యూజర్) ఆస్తులను డినోటిఫై చేస్తే అనేక సమస్యలు తలెత్తుతాయని పేర్కొంది. వక్ఫ్ బై యూజర్ ఆస్తులను రిజిస్టర్ చేయడం కష్టమని.. ఇది పలుమార్లు దుర్వినియోగమైందని ధర్మాసనం పేర్కొంది. నిజంగా ముస్లిం ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్న ఆస్తులు ఉన్నాయని.. హిందువుల ఆస్తులను హిందువులే నిర్వహిస్తున్నారు కదా? అని ప్రశ్నించింది. పార్లమెంటుకు చట్టాలు చేసే అధికారం లేదా? హిందువుల కోసం కూడా పార్లమెంట్ చట్టాలు చేస్తుంది కదా? ఢిల్లీ హైకోర్టు కూడా వక్ఫ్ భూమిలోనే ఉందని అంటున్నారని.. చారిత్రక, పురావస్తు ఆస్తులను వక్ఫ్‌గా ప్రకటించడానికి వీలు లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. వక్ఫ్ చట్టంలోని అభ్యంతరాలను ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చిన ఆయన.. వక్ఫ్ కొత్త చట్టంలోని అనేక నిబంధనలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను ఉల్లంఘిస్తున్నాయని తెలిపారు. కొత్త చట్టం ప్రకారం.. కలెక్టర్‌కు ఇచ్చే అధికారాలను సిబల్ ప్రస్తావించారు. కలెక్టర్ ప్రభుత్వంలో ఒక భాగమని, ఆయన న్యాయమూర్తి పాత్ర పోషిస్తే అది రాజ్యాంగ విరుద్ధమేనన్నారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను చేర్చే నిబంధనను కోర్టుకు దృష్టికి తీసుకొచ్చారు. ముస్లింల హక్కులను కాలరాసేలా పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టారన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా జరుగుతోన్న ఆందోళనల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడం బాధకరమని, హింసాత్మక ఘటనలు తమను తీవ్రంగా బాధించాయని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, ప్రతివాదులకు సుప్రీంకోర్టు నోటీసులు చేస్తూ.. రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. చట్టంపై స్టే విధించాలన్న పిటిషనర్ల అభ్యర్థనను తోసిపుచ్చింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. జేపీసీ ద్వారా సంపూర్ణంగా అన్నివర్గాలతో చర్చలు జరిపామని చెప్పారు. వక్ఫ్ అనేది కేవలం చారిటీకి సంబంధించిదేనని.. హిందూ ధార్మిక సంస్థలను సైతం ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని గుర్తు చేశారు.

## రెండు రకాల గుర్రాలు..
# గుజరాత్‌లో కాంగ్రెస్ వ్యూహంపై రాహుల్

**మోడాసా:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతికస్థైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్నప్పటికీ రాష్ట్రంలో వాళ్లను (బీజేపీ) ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో రెండ్రోజుల పర్యటనకు బుధవారంనాడిక్కడ వచ్చిన రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్నారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు.

**రెండు రకాల గుర్రాలు**

పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాల లో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించి నవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు. "ఈ రెండు రకాల గుర్రాలను సెపరేట్ చేయాలి. జిల్లాలను స్థానికంగానే నడపడం వల్ల అభ్యర్థులకు, ఆర్గనైజేషన్‌కు మధ్య పటిష్ట బంధం ఉంటుందనే నిశ్చితాభిప్రాయానికి పార్టీ వచ్చింది" అని ఆయన వివరించారు. నాయకులు తన దృష్టికి తెచ్చిన విషయాలను రాహుల్ మరింత వివరిస్తూ, అహ్మదాబాద్ నుంచి సీనియర్ నాయకులు వచ్చి రెండు రోజులు హంగామా చేసి వెళ్లిపోతుంటారని, వాళ్లు వెళ్లిపోగానే జనం కూడా మాయమై పోతుంటారని, దీని వల్ల బూత్‌లు కూడా గెలుచుకోలేకున్నామని కొందరు చెప్పినట్టు తెలిపారు. మరో అంతర్గత అంశాన్ని కూడా రాహుల్ ప్రస్తావించారు. చాలా మంది పార్టీ నేతలకు బీజేపీతో సంబంధాలు ఉన్నాయని తెలుస్తోందని, అలాంటి వారిని గుర్తించి పార్టీకి దూరంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

### మే 1 నుంచి 15 బ్యాంకుల విలీనం




**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, గుజరాత్, జమ్మూ మరియు కాశ్మీర్, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిస్సా మరియు రాజస్థాన్ రాష్ట్రాలలో దీని ప్రభావం కనిపించనుంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో మే ఒకటి నుంచి ఒక రాష్ట్రం ఒక ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు అనే విధానం అమలులోకి రానుంది. తాజాగా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదన ప్రకారం 11 రాష్ట్రాలలో 15 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విలీనం కోసం ఒక నోటిఫికేషన్ను విడుదల చేసింది. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఏకీకరణలో ఈ విలీనం నాలుగవ దశ అని తెలుస్తుంది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా రీజినల్ రూరల్ బ్యాంక్ ల సంఖ్య 43 నుండి 28కి తగ్గనుందని తెలుస్తుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో పాటు అనేక ప్రభుత్వ బ్యాంకులతో ఈ బ్యాంకులు అనుబంధంగా ఉన్నాయి. ముఖ్యంగా ఇవి గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలను మరింత బలోపేతం చేస్తాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం దీని ప్రభావం మొత్తం దేశంలోని 11 రాష్ట్రాలలో కనిపించబోతుంది. ప్రస్తుతం ఈ రాష్ట్రాలలో ఉన్న ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులో ఒకే సంస్థగా త్వరలో విలీనం కానున్నాయి.ఈ విధంగా తాజాగా ప్రభుత్వం ఒక రాష్ట్రం ఒక రీజినల్ రూరల్ బ్యాంకు లక్ష్యాన్ని సాధించవచ్చు.వీటి విలీనం కోసం మే 1, 2025 గా నిర్ణయించడం జరిగింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంకు స్పాన్సర్ చేసిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు అలాగే ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మరియు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ విలీనం అయ్యి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు గా మే 1 నుంచి ఏర్పడతాయి. అలాగే ఉత్తరప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాలలోని మూడు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఒకే సంస్థగా విలీనం కాబోతున్నాయి.ఉత్తరప్రదేశ్లో ఉన్న బరోడా యూపీ బ్యాంకు, ఆర్య వర్క్ బ్యాంకు, ప్రథమ యుపి గ్రామీణ బ్యాంకులను విలీనం చేసి ఉత్తరప్రదేశ్ గ్రామీణ బ్యాంకు గా ఏర్పడనున్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా సహకారంతో దీని ప్రధాన కార్యాలయం లక్నోలో ఉంటుందని సమాచారం. అదేవిధంగా బంగీయ గ్రామీణ వికాస్ బ్యాంక్ మరియు పశ్చిమ బెంగాల్ గ్రామీణ బ్యాంక్, ఉత్తర్బాంగ్ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను విలీనం చేసి పశ్చిమ బెంగాల్ గ్రామీణ బ్యాంకును పశ్చిమ బెంగాల్లో ఏర్పాటు చేయనున్నారు.

### గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు చిన్నారులు దుర్మరణం



ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు పదేళ్లలోపు చిన్నారులు దుర్మరణం పాలైన ఘటన బీహార్ లోని ముజఫర్‌పూర్ జిల్లా లో బుధవారం చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇంట్లో వంట చేస్తూ తల్లి బయటికి వెళ్లిన సమయంలో మంటలు సిలిండర్‌కు అంటుకుని పేలుడు సంభవించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. వివరాల్లోకి వెళ్తే.. ముజఫర్‌పూర్ జిల్లాలోని బరియార్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోగల రాంపూర్‌మని గ్రామానికి చెందిన మహిళ ఇంట్లో వంట చేస్తూ మిగతా వంటపాత్రలు కడిగేందుకు బయటికి వెళ్లింది. అదే సమయంలో స్టవ్ మంటలు సిలిండర్‌కు అంటుకుని పేలిపోయింది. దాంతో ఇంట్లో ఉన్న నలుగురు చిన్నారులు బ్యూటీ కుమారి (8), విపుల్ కుమార్ (5), సృష్టి కుమారి (4), హన్సిక కుమారి (3) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని చెప్పారు. కాగా ఈ పేలుడు ఘటనలో మరణించిన చిన్నారుల కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున మొత్తం 16 లక్షలు అందజేయనున్నట్లు ముజఫర్‌పూర్ జిల్లా కలెక్టర్ తెలిపారు.

### సీఎన్‌జీ ఆటోలపై నిషేధం!



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో సీఎన్‌జీ ఆటోలపై నిషేధం అంటూ జరుగుతున్న ప్రచారంపై ఢిల్లీ రవాణా శాఖ మంత్రి పంకజ్ కుమార్ సింగ్ స్పష్టత నిచ్చారు. సీఎన్‌జీ ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలతో భర్తీ చేయనున్నారనే వార్తలను మంత్రి పంకజ్ కుమార్ సింగ్ కొట్టిపారేశారు. సీఎన్‌జీతో నడిచే ఆటోరిక్షాలపై నిషేధం విధిస్తామన్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా ఢిల్లీ సర్కార్ పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ఢిల్లీలో ఎలాంటి ఆటోలను తాము నిలిపివేయబోమని ఆయన ప్రకటించారు. ఢిల్లీలో వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోందని.. దీనిని దృష్టిలో ఉంచుకుని అక్కడి ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకోబోతుందంటూ వార్తలు వచ్చాయి. త్వరలోనే 'ఈవీ పాలసీ 2.0'ను తీసుకురావడానికి సన్నద్ధమవుతున్న నేపథ్యంలో సీఎన్‌జీ ఆటోలపై బ్యాన్ విధిస్తారని పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. దీంతో రవాణా శాఖ మంత్రి స్పందిస్తూ సీఎన్‌జీ ఆటోలపై నిషేధం విధించబోమంటూ క్లారిటీ ఇచ్చేశారు.

# అవసరాలు తీర్చండి

-మొదటిపేజీ తరువాయి

వచ్చిన 16వ ఫైనాన్స్ కమిషన్‌కు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం సచివాలయం మొదటి బ్లాక్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం %-% బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వంటి అంశాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వీడియో రూపంలో ప్రదర్శించి వివరించారు. రాష్ట్ర విభజన ప్రభావం, ఆర్థిక సవాళ్లు, 2014 తరువాత వృద్ధిరేటులో రాష్ట్రం సాధించిన ప్రగతి, ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆర్థిక సంఘానికి సీఎం వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత్ వైపు ప్రయాణిస్తోంది. ఒకప్పుడు దేశ వృద్ధి రేటు చూసి ప్రపంచం హేళన చేసేది. కానీ నేడు ప్రపంచం గర్వించే స్థాయిలో భారత్ వృద్ధి సాధిస్తోంది. నేడు మనం ప్రపంచంలో 5వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం... 2028 నాటికి మూడవ స్థానానికి చేరుకుంటాం. 2047 నాటికి ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అభివృద్ధి చెందుతాం. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తివంతంగా ఉంటున్నాయి. సంస్కరణలు దేశ ముఖచిత్రాన్ని మార్చే ఫలితాలను ఇస్తున్నాయి. ఉమ్మడి ఏపీలో తెచ్చిన అనేక సంస్కరణలు అనేక మార్పులు తెచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటీని ప్రోత్సహించాం. మంచి ఫలితాలు వచ్చాయి. నేడు ఏఐ గురించి మాట్లాడుతు న్నాం. జనాభా విషయంలో కూడా మేం ఒక పాలసీ తీసుకున్నాం. జనాభా నియంత్రణ నుంచి జనాభా నిర్వహణ వైపు ఆలోచిస్తున్నాం. ఇది భారత దేశానికి కీలకమైన దశ. అమృత్ కాల్ అని చెప్పాలి. దేశం అతి గొప్ప విజయాలు సాధించేలా ఫైనాన్స్ కమిషన్ కీలక భూమిక పోషించాలి అని కోరుకుంటున్నా" అని సిఎం అన్నారు. అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ తూర్పు దేశాలకు గేట్‌వేగా ఉంది. 3 పారిశ్రామిక కారిడార్లు, విశాఖ-చెన్నయ్, చెన్నయ్-బెంగళూరు, బెంగళూరు-హైదరాబాద్ కారిడార్లు ఉన్నాయి. 6 పోర్టులు, 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దేశ ఎగుమతుల్లో 5.8 శాతం రాష్ట్రం నుంచే అవుతున్నాయి. బ్లూ ఎకానమి, ఐటీ, నాలెడ్జ్ ఎకానమి, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్,



ఐవోటీ, బ్లాక్ చెయిన్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవ డంలో రాష్ట్రం ముందుంది. గ్రీన్ హైడ్రోజన్, సోలార్, అమోనియా... ఇలా గ్రీన్ ఎనర్జీకి ఏపీ హబ్‌గా ఉంది. అటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నయ్ వంటి నగరాలు అమరావతికి చేరువలో ఉన్నాయి. ఈ నాలుగు నగరాలను కలుపుతూ దక్షిణ భారత దేశం మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే వికసిత్ భారత్ లక్ష్యంలో భాగం అవుతుంది. ప్రస్తుతం జీఎస్డీపీ రూ.18.25 లక్షల కోట్లు ఉండగా, 2028-29 నాటికి రూ.29.29 లక్షల కోట్లకు చేరుకోవాలనేది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 2029 కల్లా రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు రావాల్సి ఉంది. విభజనతో జాతీయ సంస్థలు, విద్య-వైద్య సంస్థలు, భారత ప్రభుత్వ సంస్థలు ఏపీకి లేకుండా పోయాయి. విభజన చట్టం షెడ్యూల్ 9 ప్రకారం 91 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లకు సంబంధించి రూ.1.63 లక్షల కోట్లు, అలాగే షెడ్యూల్ 10 కింద ఉన్న 142 సంస్థలకు చెందిన రూ.39,191 ఆస్తుల పంపకం అంశం రెండు రాష్ట్రాల మధ్య విభజన జరిగి పదేళ్లవుతున్నా ఇంకా పెండింగ్‌లోనే ఉంది. రాష్ట్రాభివృద్ధి కోసం కొత్తగా 19 పాలసీలు ప్రవేశపెట్టాం. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎంఎస్ఎంఈ, మేరిటైమ్, క్లీన్ ఎనర్జీ, టూరిజం, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీల ద్వారా పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నాం.

**ఇవీ ఆంధ్రప్రదేశ్ అవసరాలు..**

1. పోలవరం-బనకచర్ల అనుసంధానం
2. తాగునీటి ప్రాజెక్టులు
3. 5 పర్యాటక హబ్‌లు(అమరావతి, విశాఖపట్నం, అరకు, తిరుపతి, రాజమహేంద్రవరం) ఐఐటీ తిరుపతిలో ఇంక్యుబేషన్ సెంబర్, బుద్ధిస్ట్ సర్క్యూట్, అమరావతిలో జాతీయ మ్యూజియం, విశాఖపట్నంలో వరల్డ్ క్లాస్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు
4. నాలెడ్జ్ ఎకానమీలో భాగమైన క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు, స్కిల్ డెవలప్మెంట్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, 100 శాతం అక్షరాస్యత
5. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్ వేలు, రహదారులు
6. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి రీజనల్ గ్రోత్ సెంటర్లు... ఈ ప్రాజెక్టులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి గ్రాంట్లు ఇచ్చేలా సిఫారసులు చేయాలని ఆర్థిక సంఘాన్ని ముఖ్యమంత్రి కోరారు.

## చర్చగా మారిన ఆర్పీ సిసోడియా బదిలీ వ్యవహారం

# ముక్కుసూటితనమే మైనస్సా

**విజయవాడ :** ఏపీ రెవిన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా బదిలీ వ్యవహారం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారుల మధ్య ఆధిపత్య పోరులో భాగంగా సిసోడియాను అప్రధాన్య పోస్టుకు బదిలీ చేసినట్టు ప్రచారం జరుగుతోంది. గత నెలలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సిసోడియా స్వాగతోపన్యాసం చేయాల్సి ఉన్నా ఆయన మాట్లాడలేదు.ఇటీవలి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆర్పీ సిసోడియా స్వాగతోపన్యాసం చేయకుండా కొందరు సిఎంఓ అధికారులు అడ్డు పడ్డారనే ప్రచారం జరిగింది. అప్పట్లోనే ఏపీ ఐఏఎస్ అధికారుల్లో ఏదో జరుగుతోందనే ప్రచారం జరిగింది. తాజాగా సిసోడియాకు స్థాన చలనం కలగడంతో అధికారుల మధ్య ఆధిపత్య పోరు చర్చనీయాంశంగా మారింది.పలువురు ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోస్టింగ్ లేకుండా ఖాళీగా ఉన్న పలువురు అధికారులకు కూడా పోస్టింగ్ దక్కింది. వీరిలో వైసీపీ హయంలో చక్రం తిప్పిన అధికారులు కూడా ఉన్నారు. జగన్ హయంలో సిఎంఓలో పనిచేసిన అధికారులతో పాటు పలువురు కన్ఫర్డ్ ఐఏఎస్‌లకు పోస్టింగ్ దక్కింది. ఈ క్రమంలో స్పెషల్ సీఎస్‌గా ఉన్న అధికారిని అప్రధాన్య పోస్టుకు బదిలీ చేయడం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం ఏపీ సీఎస్‌గా 1992 బ్యాచ్‌కు చెందిన విజయానంద్ ఉన్నారు. ఈ ఏడాది నవంబర్‌లో విజయానంద్ పదవీ విరమణ చేస్తారు. ప్రభుత్వం మరికొంత కాలం ఆయన పదవీ కాలాన్ని పొడిగించే అవకాశాలు లేకపోలేదు.సీఎస్ కంటే సీనియార్టీలో శ్రీలక్ష్మి ముందు ఉన్నారు. శ్రీలక్ష్మిపై పలు అభియోగాలు ఉన్నాయి. గత ప్రభుత్వం పురపాలక శాఖ బాధ్యతలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీనియార్టీలో ముందున్నా శ్రీలక్ష్మిని పక్కన పెట్టారు. ఆమె తర్వాత సీనియార్టీలో అనంతరాము, సాయిప్రసాద్; అజయ్ జైన్ ఉన్నారు. సాయిప్రసాద్ 2026 మే నెలలో, అజయ్ జైన్ 2026 జులైలో పదవీ విరమణ చేస్తారు. వారి తర్వాత సీనియర్‌గా 1991 బ్యాచ్‌కు చెందిన ఆర్పీ సిసోడియా ఉన్నారు. ఈ క్రమంలో అధికారుల మధ్య నెలకొన్న విభేదాలతో సిసోడియా బలయ్యారని ప్రచారం జరుగుతోంది.అధికారుల పనితీరుపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిఘా వర్గాల నుంచి సమాచారాన్ని సేకరిస్తుంది. ఈ క్రమంలో కీలక శాఖలకు బాధ్యులుగా ఉన్న అధికారుల పని తీరుపై నెలన్నర క్రితం ఇంటెలిజెన్స్ అధికారులు సమాచారాన్ని సేకరించారు. ఈ క్రమంలో సిఎంఓలో పనిచేసే అధికారుల పనితీరుపై ఇంటెలిజెన్స్ వర్గాలు సమాచారాన్ని సేకరించాయి.పలువురు అధికారుల



వ్యవహార శైలిపై నిఘా వర్గాలు సమాచారాన్ని సేకరించినా కొందరు అధికారులు ప్రత్యేకంగా ఆర్పీ సిసోడియా పనితీరును ప్రభుత్వ పెద్దలకు చేరవేసినట్టు తెలుస్తోంది. దీని వెనుక జరిగిన పరిణామాలపై అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.రెవిన్యూ శాఖ బాధ్యుడిగా జిల్లా కలెక్టర్ల పనితీరుకు స్పెషల్ సీఎస్‌ను బాధ్యుడిని చేసినట్టు ఐఏఎస్‌లలో ప్రచారం జరుగుతోంది. జిల్లాల్లో పెండింగ్ ఫైల్స్ క్లియర్ కాకపోవడానికి సిసోడియాను బాధ్యుడిని చేసి కొద్ది రోజులుగా పక్కన పెట్టినట్టు తెలుస్తోంది. మరోవైపు కీలకమైన రెవిన్యూ శాఖను తమకు నచ్చిన వారికి అప్పగించే క్రమంలోనే సిసోడియాను పదవి నుంచి తప్పించారనే ప్రచారం ఉంది. ఈ క్రమంలో సిసోడియాపై ఇచ్చిన నివేదికలో పలు ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. రెవిన్యూ శాఖలో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం పెరగడం, భూ కేటాయింపులు, అనుమతులను మంజూరు చేయడంలో నిబంధనల ఉల్లంఘనలు తెరపైకి వచ్చాయి.రెవిన్యూశాఖలో పనిచేస్తోన్నఓ రిటైర్డ్ ఉద్యోగిపై పలు ఆరోపణలు రావడంతో కొద్ది రోజుల క్రితం అతడిని పదవి నుంచి తప్పించారు. 73ఏళ్ల సదరు ఉద్యోగి.. రిటైర్మెంట్ తర్వాత కూడా రెవిన్యూ శాఖలో పని చేస్తున్నారు. అనుభవం పేరుతో రెవిన్యూ శాఖలో చక్రం తిప్పుతున్నారు. ఈ క్రమంలో విశాఖపట్నంలో చేసిన భూ కేటాయింపులు వివాదాస్పంగా మారాయి. జిల్లాల్లో భూముల వ్యవహారాల్లో వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, రెవిన్యూ శాఖ ఉన్నతాధికారి పేరుతో పైరవీలు చేస్తున్నట్టు తెలియడంతో అతడిని తొలగించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఐఏఎస్ అధికారికి మాజీ ఉద్యోగికి మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణ జరిగినట్టు సచివాలయ వర్గాలు చెబుతున్నాయి.తమ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగిని తొలగించడంతో కొన్ని కుల సంఘాలు రెవిన్యూ శాఖ కార్యదర్శిపై సీఎంఓలో ముఖ్యమైన అధికారులకు ఫిర్యాదులు చేశాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పోస్టుకు ఆర్పీ సిసోడియా ప్రయత్నాలు చేస్తున్నారని తెలియడంతో ఆయన్ని కీలక బాధ్యతల నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు జరిగినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా వ్యక్తిగత ఆరోపణలతో నివేదికలు ఇచ్చినట్టు తెలుస్తోంది.గుంటూరు జిల్లాకు చెందిన బీజేపీ నాయకుడితో ఐఏఎస్ అధికారి సన్నిహితంగా ఉంటున్నాడని నిఘా వర్గాల ద్వారా గుర్తించాయి. సీఎస్ రేసులో ఉన్న ఇతర ఐఏఎస్‌లు అప్రమత్తం కావడం, సిసోడియాను కీలక బాధ్యతల నుంచి తప్పించేందుకు స్కెచ్ వేసినట్టు తెలుస్తోంది.ఆర్పీ సిసోడియా రెవిన్యూ శాఖ బాధ్యతలు నిర్వహించిన సమయంలో "కవి" పేరుతో ఓ ప్రైవేట్ వ్యక్తి పెత్తనం చెలాయించినట్టు తెలుస్తోంది. రెవిన్యూ శాఖ మంత్రి తాలుకా అంటూ గత పది నెలలుగా రెవిన్యూ శాఖలో చక్రం తిప్పాడని ప్రభుత్వ పెద్దలకు సన్నిహితుడు కావడంతో ఆ శాఖ కార్యదర్శి చూసి చూడనట్టు వదిలేశారు. ప్రైవేట్ సంభాషణల్లో ఐఏఎస్ అధికారి చేసిన వ్యాఖ్యలను రికార్డు చేసి సిఎంఓకు చేరవేయడంతో తాజా బదిలీ జరిగినట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో రెవిన్యూ శాఖలో ప్రైవేట్ వ్యక్తుల నిర్వాకంపై కొందరు రెవిన్యూ శాఖ కార్యదర్శిని అప్రమత్తం చేసినా మంత్రి తాలుకాగా ప్రచారం కావడంతో సిసోడియా తేలిగ్గా తీసుకోవడం ఆయన కొంప ముంచినట్టు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో ఆ శాఖ బాధ్యులు సురక్షితంగా ఉంటే ఐఏఎస్ అధికారి మాత్రం బలయ్యారు. మొత్తంగా ఏపీ క్యాడర్ ఐఏఎస్‌లలో నెలకొన్న విభేదాలు తాజా బదిలీలు అద్దం పడుతున్నాయి

## రాష్ట్రాలకు పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వాలి

-మొదటిపేజీ తరువాయి

డాక్టర్ వైవీ రెడ్డి ఉన్నప్పుడు రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పన్నుల వాటాను తొలిసారిగా 32 శాతం నుంచి 42 శాతం వరకు పెంచుతూ సిఫార్సు చేశారు. ఆ తర్వాత 15వ ఆర్థిక సంఘం డాక్టర్ ఎన్‌కె సింగ్ ఉన్నప్పుడు 41 శాతం ఇచ్చారు. అయితే 42 శాతం సిఫార్సు చేసినా, వాస్తవంగా నిధులు వచ్చే సరికి అందులో 10 శాతం తగ్గుతుంది. అంటే మనకు నికరంగా వచ్చేది 32 శాతమే. ఎందుకంటే కేంద్రం సెస్సులు, సర్‌ఛార్జ్‌ల పేరుతో ఆ వాటాలో కోత పెడుతుంది. అందుకే మా పార్టీ నుంచి ఏం కోరామంటే, పన్నుల వాటాలో 50 శాతం ఇవ్వమని కోరాము. ఎందుకంటే, రాష్ట్రాలకు అవసరాలు, ఖర్చులు ఉంటాయి అని చెప్పాం. అందుకే కనీసం 50 శాతం ఇస్తే, 40 శాతం నిధులు వస్తాయి కాబట్టి.

**ఆ రాష్ట్రాలకు ప్రత్యేక బోనస్ ఇవ్వాలి:**

రాష్ట్రాలకు పన్నుల వాటా నిర్ధారణకు గతంలో 1971 జనాభా లెక్కలు తీసుకునే వారు. కానీ, ఇప్పుడు 2011 జనాభా లెక్కలు పరిగణలోకి తీసుకుంటున్నారు. అయితే పలు రాష్ట్రాలు అనేక విధానాల ద్వారా జనాభా తగ్గించాయి. దీంతో ఆయా రాష్ట్రాలకు ఇప్పుడు నష్టం జరుగుతోంది. కాబట్టి, కుటుంబ నియంత్రణ బాగా అమలు చేసి, జనాభా తగ్గించుకున్న రాష్ట్రాలకు ప్రత్యేకంగా బోనస్ ఇవ్వాలని కోరాం.

**2014-19 మధ్యలోనే రాష్ట్ర అప్పులు ఎక్కువ:**

రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ తర్వాత 14,15 ఆర్థిక సంఘాలు వచ్చాయి. 14వ ఆర్థిక సంఘం సమయంలో టీడీపీ, 15వ ఆర్థిక సంఘం ఉన్నప్పుడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉంది. ఒక కఠోర వాస్తవం ఏమిటంటే.. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 2014%-%19 మధ్యలోనే రాష్ట్ర అప్పులు దారుణంగా పెరిగాయి. కానీ, గత కొన్నేళ్లుగా ఒక సెక్షన్ ఆఫ్ మీడియా, వైయస్సార్‌సీపీ ప్రభుత్వంపై దారుణంగా దుష్ప్రచారం చేసింది. ఇంకా చేస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత, టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 2014%-%19 మధ్యలోనే ఎక్కువ అప్పు చేశారు. అప్పుడే అప్పు శాతం ఎక్కువ. 2019%-%24 మధ్య కోవిడ్ ఉన్నా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేసిన అప్పు శాతం తక్కువ. ఆ లెక్కలు కేంద్ర ప్రభుత్వ విభాగాలే తేల్చి చెబుతున్నాయి. అన్నింటికీ పక్కాగా గణాంకాలు ఉన్నాయి. అయినా ఇష్టానుసారం అప్పుల లెక్కలు చెప్పారు. రూ.14 లక్షల కోట్లు అని, రూ.12 లక్షల కోట్లు అని నోటికొచ్చిన అంకెలు చెప్పారు.

**ఇప్పుడు వారంతా ఏమయ్యారు?:**

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి మంగళవారం అప్పు చేస్తున్నారని, రాష్ట్రం మరో శ్రీలంక అవుతోందని విషం చిమ్మారు. అదే పనిగా దుష్ప్రచారం చేశారు. మరి ఇప్పుడు వారంతా ఏమయ్యారు?. ఇప్పుడు ఈ ప్రభుత్వం అంత కంటే దారుణంగా ఎక్కువ అప్పు చేస్తోంది. పైగా, ఒక్క పథకం కూడా అమలు చేయడం లేదు. అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కోవిడ్ ఉన్నా, ఒక్క పథకం కూడా ఆపలేదు.

**5 ఏళ్లలో ఏం కడతారు?:**

మనకు అధికారం ఇచ్చింది 5 ఏళ్లకా? అంత కంటే ఎక్కువా?. ఆ సమయంలో ఒక రాజధాని కడతారా? లేక ఒక నగరం కడతారా?. అసలు మనకున్న శక్తి ఎంత?. మన దగ్గర ఒక బైక్, ఒక కారు కొనే డబ్బులు ఉన్నప్పుడు విమానం కొంటానంటే ఎలా? ఇప్పుడు ఈ ప్రభుత్వం చేస్తోంది అదే. మరి ఆ అప్పు తిరిగి ఎవరు చెల్లించాలి. మా పార్టీ విధానం అప్పుడైనా, ఇప్పుడైనా ఒక్కటే. సామాన్యులు బాగుండాలి. వారు అభివృద్ధి చెందాలి. వారికి ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు కావాలి అని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు.

## ఎకరాల్లో అమరావతి మెగా రైల్వే స్టేషన్

**విజయవాడ :** దేశంలోనే అతి పెద్ద రైల్వే స్టేషన్ కి అమరావతి కేరాఫ్ అడ్రస్ గా మారబోతోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని దక్షిణ భారత దేశంలోనే అత్యంత ముఖ్యమైన స్టేషన్లలో ఒకటిగా మార్చబోతోంది రైల్వే శాఖ. దాదాపు 1500 ఎకరాల సువిశాల ప్రాంగణంలో మెగా రైల్వే స్టేషన్ ఏర్పాటు కానుంది. నెక్కల్లు-పెదపరిమి సమీపంలో ఈ స్టేషన్ ఉంటుంది.మెగా రైల్వే స్టేష్ తో పాటు.. దానికి అనుసంధానంగా రైల్వే లైన్లను నిర్మించేందుకు రైల్వే శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తొలి విడతలో ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి అమరావతికి రైల్వే లైన్ నిర్మిస్తోంది. మొత్తం 56.53 కి.మీ. రైల్వే లైన్‌లో తొలి దశలో 27 కి.మీ. ఏర్పాటు చేయబోతున్నారు. దాములూరు-వైకుంఠపురం మధ్య కృష్ణానదిపై 3.2 కి.మీ. పొడవున రైల్వేబ్రిడ్జి నిర్మాణాన్ని కూడా చేపట్టబోతున్నారు. దీనికోసం తొలి దశలో 800 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్టు తెలుస్తోంది. మొత్తంగా అమరావతి సెంట్రిక్ గా జరిగే రైల్వే పనులకోసం 2245 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నారు. రాబోయే నాలుగేళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు.ఉత్తరాదికి, మధ్య భారత దేశానికి, దక్షిణాదికి ఒక వారధిగా అమరావతి రైల్వే స్టేషన్ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. అమరావతి నుంచి దేశంలోని అన్ని ప్రముఖ నగరాలకు రైల్వే లైన్లు ఉంటాయి. బెంగళూరు, కోల్ కత, నాగపూర్, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, దేశంలోని ఇతర నగరాలకు సైతం కనెక్టివిటీ పెంచుతారు. ఇక కార్గో టెర్మినల్ మరో ప్రత్యేకత. సరకు రవాణాకోసం రాష్ట్రంలోని ప్రధాన ఓడరేవులైన మచిలీపట్నం పోర్ట్, కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం పోర్ట్ లతో అమరావతికి లింక్ ఏర్పాటు చేస్తారు. మల్టీ మోడల్ కమర్షియల్ కార్గో టెర్మినల్ ని ఎన్టీఆర్ జిల్లాలోని పరిటాల వద్ద ఏర్పాటు చేయబోతున్నారు.అమరావతి ప్రాంతంలో ఉన్న అమరలింగేశ్వర స్వామి ఆలయం, ఉండవల్లి కేవ్స్, అమరావతి స్థూపం, ధ్యాన బుద్ధ విగ్రహం.. ఇలా పర్యాటకంగా కూడా అమరావతి అభివృద్ధికి ఈ రైల్వే లైన్లు దోహదపడతాయని అంటున్నారు. అమరావతితోపాటు ఆంధ్రప్రదేశ్ లో 73 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది.అమరావతి నగరానికి రైల్వేలైన్ ను 2017-18లోనే కేంద్రం మంజూరు చేసింది. కానీ వివిధ కారణాల వల్ల అప్పట్లో అది సాధ్యం కాలేదు. పనులు కూడా ముందుకు కదల్లేదు. వైసీపీ ప్రభుత్వంలో అమరావతి అభివృద్ధి పూర్తిగా మూలన పడింది. తిరిగి ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి పనులు చకచకా ముందుకు కదులుతున్నాయి. ఈసారయినా అమరావతిలో శాశ్వత నిర్మాణాలు చేపట్టి, అభివృద్ధి అంటే ఏంటో చూపించి ఎన్నికలకు వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారు. అందుకే ఎన్నికలకు ముందుగానే అమరావతి రైల్వే ప్రాజెక్ట్ ని పూర్తి చేయాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాజధానికి రైల్వే టెర్మినల్ ప్రధాన ఆకర్షణగా మారుతుంది. అమరావతి రైల్వే లైన్ నిర్మాణంపై కేంద్రం కూడా ఉత్సాహంగా ఉంది. ఇప్పటికే పలుమార్లు రైల్వే మంత్రి కూడా అమరావతి రైల్వే పురోగతిపై స్పందించారు.

## విశాఖ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్

**విశాఖపట్టణం :** రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం వైజాగ్. రాష్ట్రం విడిపోయిన తర్వాత.. విశాఖ అభివృద్ధిపై ప్రభుత్వాలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాయి. పరిశ్రమలను ఆకర్షిస్తున్నాయి. ఐటీ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నాయి. దీంతో విశాఖ చుట్టుపక్కల భూముల రేట్లు క్రమంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో భూములపై పెట్టుబడి పెడితే.. భవిష్యత్తు బంగారం అవుతుందని నిపుణులు చెబుతున్నారు..భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం రాబోతుంది. దీంతో ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ పరంగా చాలా ముఖ్యమైనదిగా మారుతోంది. విమానాశ్రయానికి దగ్గరగా ఉన్నందున నివాస, వాణిజ్య స్థలాలకు డిమాండ్ పెరుగుతోంది. అనందపురం, తగరపువలస వంటి ప్రాంతాలు కూడా భోగాపురానికి సమీపంలో ఉండటంతో అభివృద్ధి చెందుతున్నాయి.మధురవాడ..ఇది విశాఖపట్నంలోని ప్రధాన ఐటీ హబ్. ఇక్కడ అనేక ఐటీ కంపెనీలు, విద్యా సంస్థలు ఉన్నాయి. ఉద్యోగులు, విద్యార్థుల కోసం నివాస స్థలాలకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. గత కొన్నేళ్లుగా ఇక్కడ భూముల రేట్లు స్థిరంగా పెరుగుతున్నాయి. భవిష్యత్తులో కూడా ఇదే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉంది.యెండాడ కూడా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడ అనేక రెసిడెన్షియల్ ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇది ఐటీ హబ్‌కు దగ్గరగా ఉండటంతో ఉద్యోగులకు అనుకూలమైన ప్రాంతంగా మారింది. ప్రశాంతమైన వాతావరణం, మంచి కనెక్టివిటీ ఈ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా మారుస్తున్నాయి. ఈ ప్రాంతంలో భవిష్యత్తులో భూముల రేట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది.గాజువాక, కూర్మన్నపాలెం.. గాజువాక ఒక పారిశ్రామిక ప్రాంతం. ఇక్కడ అనేక పెద్ద పరిశ్రమలు ఉన్నాయి. కూర్మన్నపాలెం కూడా గాజువాకకు దగ్గరగా అభివృద్ధి చెందుతోంది. ఈ ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండటంతో నివాస స్థలాలకు డిమాండ్ ఉంటుంది.పెందుర్తి, సబ్బవరం..ఈ ప్రాంతాలు నగరానికి కొంచెం దూరంగా ఉన్నప్పటికీ.. ఇక్కడ తక్కువ ధరలకు భూములు అందుబాటులో ఉన్నాయి. భవిష్యత్తులో నగర విస్తరణ జరిగే అవకాశం ఉండటంతో ఇక్కడ కూడా భూముల రేట్లు పెరిగే అవకాశం ఉందిఆనందపురం.. ఇది ఐటీ హబ్‌కు, భోగాపురం విమానాశ్రయానికి మధ్యలో ఉంటుంది. ఇక్కడ రెసిడెన్షియల్ ప్రాజెక్టులు

మా కలం - సామాజిక బలం
RNI No : APTEL/2020/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# గర్భస్థ దశ నుంచి పౌష్టికాహారం తీసుకోవాలి

## సీడిపిఓ ఉమామహేశ్వరి



**స్వర్ణసాగరం ఓజిలి ఏప్రిల్ 16:** గర్భం దాల్చిన ప్రతి గర్భవతి గర్భస్థ దశ నుంచి పౌష్టికాహారం తీసుకోవాలని సీడిపిఓ ఉమామ హేశ్వరి పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఓజిలి ఎన్ఎస్ఆర్ గిరిజన కాలనీ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఉమామహేశ్వరి మాట్లాడుతూ గర్భస్థ దశ నుంచి రెండు సంవత్సరాల పిల్లల వరకు వెయ్యి రోజుల సంరక్షణ, పౌష్టికాహారం, తీసుకోవాల్సిన జాగ్రత్త లపై గర్భవతులు బాలింతలకు అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డేనియల్ రాజు మాట్లాడుతూ పోషకాహారం లోపించడం వలన శిశు మరణాలు సంభవిస్తాయని తెలియజేశారు. అలాంటి పిల్లలను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పంపితే పరీక్షలు నిర్వహించి తిరుపతిలోని ఎన్ఆర్సి కేంద్రంకు పంపి వైద్యం చేయిస్తామని తెలియజేశారు. గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుజన, కార్యకర్తలు శ్యామల, పద్మ, విజయ, బంగారమ్మ, సరస్వతి, విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ అధికారిని రోజా తదితరులు పాల్గొన్నారు.

# ఆరో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష.

## పరీక్ష రాస్తున్న విద్యార్థులు.



**కనిగిరి స్వర్ణసాగరం ఏప్రిల్ 16**

రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్ నందు జరుగుతున్న ఆరో తరగతి ప్రవేశ పరీక్షల్లో కనిగిరి మోడల్ స్కూల్ నందు మోడల్ పరీక్షకు 132 మంది విద్యార్థులు ఆన్లైన్ చేసుకోగా 88 విద్యార్థులు పరీక్ష రాసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ తులసి పద్మావతి తెలిపారు.

# సప్తగిరి ప్రసాద్‌ను పరామర్శించిన లోకేష్ రాయల్

## కార్యక్రమంలో జనసేన నాయకులు



**స్వర్ణసాగరం ఐరాల, ఏప్రిల్ 16**

సప్తగిరి ప్రసాద్‌ను పరామర్శించిన లోకేష్ రాయల్. తిరుపతిలో బుధవారంస్వగృహం నందు సినీకామెడీ యాక్టర్ సప్తగిరి ప్రసాద్ అమ్మగారు ఈమధ్య మరణించడంతో సప్తగిరి ప్రసాద్‌ను ఐరాల మండలం పాత పాళ్యం పంచాయతీ సర్పంచ్, జనసేన పార్టీ నాయకులు లోకేష్ రాయల్ కలసి పరామర్శించారు, ఈ కార్యక్రమంలో కానీ పకం ఆలయ మాజీ బోర్డు సభ్యులు పూల ప్రభాకర్, జనసేన పార్టీ అధికార ప్రతినిధి మట్టపల్లి మునిరాజులు, హరిబాబు రాయల్, తదితరులు ఉన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి

## నివాళులర్పించిన కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు



**కనిగిరి స్వర్ణసాగరం ఏప్రిల్ 16** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా పిసి పిల్లి మండలం పడమటి పల్లే గ్రామంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్ర హానికి కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు ధూళిపాళ్ల వీరభద్రరావు, ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు సంగరాజు సాయి మనోజ్, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గోన దానయ్య అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం నాయకులు ధూళిపాళ్ల వీరభద్రరావు మాట్లాడుతూ అమరజీవి భాషా సంయుక్త రాష్ట్రాల ఉద్యమ నిర్మాత శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా రాష్ట్రాలు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. తెలుగు మాట్లాడే వారి కోసం తెలుగు రాష్ట్రం ఏర్పాటు చేయాలని దీక్ష చేసి తమిళుల తెలుగు వివక్షకు వ్యతిరేకంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరుడైన పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేని అన్నారు. ఆయన త్యాగాలను గుర్తించి నేడు రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పొట్టి శ్రీరాములు పడమటిపల్లిలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ధూళిపాళ్ల మల్లికార్జున రావు అన్నారు. పొట్టి శ్రీరాములు పాలేటి పల్లి రిజర్వాయర్ పేరు పెట్టడం జరిగిందని అన్నారు ,పాలేటిపల్లి రిజర్వాయర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. కనిగిరిలో ఏర్పాటు చేయనున్న ట్రిబుల్ ఐటీ కాలేజీకి పొట్టి శ్రీరాములు ట్రిబుల్ ఐటీ కాలేజీగా నామకరణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పొట్టి శ్రీరాములు త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని యువత ముందుకు నడవాలని బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు సంగరాజు సాయిమనోజ్ అన్నారు, పొట్టి శ్రీరాములు స్మారక కేంద్రాన్ని పడమటి పల్లిలో ఏర్పాటు చేయాలని దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గోన దానయ్య కోరారు ,అనంతరం పొట్టి శ్రీరాములు నివసించిన ఆయన నివాసాన్ని సందర్శించారు ఆయన చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు, పొట్టి శ్రీరాములు సేవాసంఘం అధ్యక్షులు పేరం నాగ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో పంటకు వెంటనే నీరు విడుదల చేయాలి

## వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతి రావు




**కోవూరు, స్వర్ణసాగరం, ఏప్రియల్ 17:**

కోవూరు నియోజకవర్గం రైతుల పక్షాన వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతి రావు గారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర వైఎస్సార్సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా చలపతి రావు మాట్లాడుతూ, “రెండో పంట వేసుకోవాలని ఎదురుచూస్తున్న రైతులకు వెంటనే నీళ్లు విడుదల చేయాలి. పాలకులకు పట్టకపోయినా, జిల్లా కలెక్టర్ గారు స్పందించి, అధికారులతో ఐఏబీ సమావేశం తక్షణమే నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలి. అప్పటివరకు రైతులకు న్యాయం జరగదు,” అన్నారు. అలాగే ఆయన, “డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజకవర్గంలో రైతులు పండించిన పంట ఎంత? ప్రభుత్వం కొనుగోలు చేసిన పంట ఎంత? అన్నదానిపై స్పష్టత ఇవ్వాలి. రైతుల దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని, గిట్టుబాటు ధరలు అందించాలని” డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గానికి చెందిన రైతులు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, రైతు విభాగ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్మృతి వనం

## ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోం

### జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి



**మడకశిర స్వర్ణసాగరం ఏప్రిల్ 16**

విజయవాడ నడిబొడ్డున స్వరాజ్ మైదానంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనంను రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ప్రైవేట్ పర్వం చేయాలనే ఆలోచన విధానాన్ని వైఎస్ఆర్సిపి శ్రీసత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రపంచంలోనే ఎక్కడలేని విధంగా ఎవరికి రాని ఆలోచనతో విజయవాడ నడిబొడ్డు నాస్వరాజ్ మైదానంలో 125 అడుగుల ఎత్తైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తూ శృతి వనం గా (స్టాచి ఆఫ్ సోషల్ జస్టిస్) ఏర్పాటు చేసి దళితుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారు. కూటమి ప్రభుత్వం మరింతగా అభివృద్ధి చేయాల్సింది పోయి అక్కడ వాణిజ్య వ్యాపార కేంద్రంగా ఏర్పాటు చేస్తామనే ఆలోచన హేమమైన చర్యగా భావిస్తున్నాం. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దళితులపై ప్రేమ ఉంటే ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకొని అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఆలోచనలో మార్పు లేకపోతే చంద్రబాబు నాయుడు దళిత ద్రోహిగా మిగిలిపోతారు. అదే జరిగితే చంద్రబాబు నాయుడుని దళితవాడలోకి రాకుండా అడ్డుకుంటాం గతంలో కూడా చంద్రబాబు నాయుడు దళితుల్లో పుట్టాలని ఎవరు కోరుకుంటారు అని హేళన చేసి మాట్లాడడం వారం క్రితం బడుగు బలహీనులు ఆ పుటికే ఆలోచన చేస్తార అని అనడం ఇలాగే అనేక సందర్భాల్లో అనేక రకాలుగా దళితులను కించపరుస్తూ మాట్లాడడం మీకు స్థాయికి తగునా అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రశ్నిస్తున్నాం.అవసరమైతే ప్రైవేటీకరణ జరగకుండా గ్రామస్థాయి నుంచి ఆందోళన చేపట్టి అడ్డుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం

## శంకుస్థాపన విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర స్వర్ణసాగరం ఏప్రిల్ 16**

18తేదీన శుక్రవారం నాడు మడకశిర నియోజకవర్గంలో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపన కార్యక్రమంకు రాష్ట్ర మంత్రివర్యులు, విద్యుత్ శాఖ మత్యలు గొట్టిపాటి రవికుమార్, జిల్లా ఇంచార్జ్ మరియు రెవెన్యూ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, బీసీ వెల్ఫేర్, మరియు చేనేత జౌళిశాఖ మాత్యులు సవితమ్మ, హిందూపురం ఎంపీ హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి విచ్చేయుచున్నారు. కావున కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు కలిసి విజయవంతం చేయాలని కోరడం జరిగింది. విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం చేయు వివరాలు మడకశిర మండలం,వై బి హల్లి ,కదిరేపల్లి, ఆగళి మండలంలో ఇనుగలూరు అమరపురం మండలం శివరం ,విద్యుత్ సబ్ స్టేషన్ భూమి పూజ, రొల్లమండలం ఇనుగలూరు, గుడిబండ మండలం కే,కే పాళ్యం, మడకశిర మండలం గుండుమల

# హౌసింగ్ లబ్ధిదారులకు కలెక్టర్ సూచనలు



**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 16** ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయని సద్వినియోగం చేసుకొని త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని హౌసింగ్ లబ్ధిదారులకు కలెక్టర్ సమీమ్ అన్సరియా తెలిపారు. బుధవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక అర్థం హౌసింగ్ కాలనీని సందర్శించి గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీ పర్యాటక సంస్థ చైర్మన్ నూక సాని బాలాజీ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ కఫార్ పిడి శ్రీనివాస ప్రసాద్ హౌసింగ్ అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అభినందనలుతో పాటు

## అవసరాలు, మౌలిక వసతులు కూడా కల్పించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్



**గుడిబండ స్వర్ణ సాగరం ఏప్రిల్ 16**

ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీ సత్య సాయి జిల్లా గుడిబండ లోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించడంను ఎస్ ఎఫ్ ఐ శ్రీ సత్య సాయి జిల్లా కమిటీ గా విద్యార్థులను , ప్రిన్సిపల్ ను,అధ్యాపకులను, సిబ్బంది నీ అభినందిస్తున్నాము. అదే విధంగా రెండు రోజుల క్రితం స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా కళాశాలకు విచ్చేసి అందరినీ అభినదించడం మంచిదే అయితే అదే తరుణంలో ఈ కళాశాల స్థాపించి ఇప్పటికీ 7 సంవత్సరాల పైగా కావస్తున్న ఇప్పటికీ ఇరుకు గదుల్లో, ఇబ్బందుల మధ్య విద్యార్థులు చదువు కోవాల్సి వస్తోంది.ఈ ప్రభావం అమ్మాయిలపై మరి ఎక్కువగా ఉంటుంది.గతంలో కూడా చాలా సార్లు అధికారులకు , ప్రజా ప్రతినిధులుకు విన్న వించినా ఫలితం లేదు. కావున ఇప్పటికైనా వచ్చే విద్యసంవత్సరం ప్రారంభంలోపు గుడిబండ, గుండుమలలోని జ్యోతి రావు పులే గురుకుల పాఠశాల, కళాశాలల భవనాలు పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకుని రావాలని,మౌలిక వసతులు కల్పించాలని, తద్వారా విద్యార్థులు మరింత చదవడానికి రాష్ట్ర స్థాయి ర్యాంక్‌లు సాధించడానికి అవకాశం ఉంటుంది, కావున, తక్షణమే భవనాలు పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గుడిబండ నాయకులు అంజి, వినోద్, తిప్పేశ్ పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనం సాగించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 16**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ గర్భిణీలు బాలింతలు ఆరోగ్యకరమైన జీవనం సాగించాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. బుధవారం కనిగిరి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన పక్షోత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కల నరసింహారెడ్డి మాట్లాడుతూ మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలని బంగారు బాల్యం పేరుతో కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అందుకు జిల్లా కలెక్టర్ ను ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# శాశ్విత నీటి పరిష్కారం కోసం కలెక్టర్‌కు వినతి




**కనిగిరి స్వర్ణసాగరం ఏప్రిల్ 16**

కనిగిరి మున్సిపాలిటీలో శాశ్విత నీటి పరిష్కారం ఏర్పాటు చేయాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియాను కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ వినతి పత్రం అందజేశారు. కనిగిరి మున్సిపాలిటీ మొట్టమొదట గ్రామపంచాయతీగా తదుపరి నగర పంచాయతీగా ప్రస్తుతం మున్సిపాలిటీగా మార్పు చెంది ఉన్నది. కానీ, అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నది కనిగిరి మున్సిపాలిటీ జనాభా సుమారు 50 వేల పైచిలుకు కలిగి ఉంది. కనిగిరి మున్సిపాలిటీ ప్రాంతంలో నీటి సదుపాయం లేనందున ప్రజలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడినది.గతంలో ప్రభుత్వం నుండి నీటి సరఫరాకు ఏఎస్సి గ్రాంట్ మంజూరు చేశారు.కానీ కొంతకాలం నీటి సదర్ గ్రాండ్ విడుదల చేసిన కారణంగా ప్రస్తుతం నేటి సరఫరాకు జనరల్ ఫండ్ నుండి డబ్బులు ఖర్చు చేయబడుచు ఉన్నది. మున్సిపాలిటీ కి వచ్చే ఆదాయం మొత్తం నీటి సరఫరాకే సరిపోతుంది. అందువలన కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేకపోవుచున్నది. ఏ ఎస్ సి గ్రాంటు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.ఆమె సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటానని ఆమె తెలిపారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా 2లక్షలతో

## పాఠశాలలో సభా వేదిక ఏర్పాటు



**పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 16.** మండలంలోని పెన్నేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ దివంగతనేత గాలి మాధవ నాయుడు, గాలి రాధమ్మ జ్ఞాపకార్థంగా పెళ్లకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సభావేదికను మాజీ సర్పంచ్ గాలి రమేష్ నాయుడు, జయప్రద దంపతులు ఏర్పాటు చేసి ప్రారంభించారు. పాఠశాల అవసరాల నిమిత్తం రెండు లక్షలు సొంత నిధులతో సభా వేదిక ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారని, పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం తమ వంతు సహాయం ఖచ్చితంగా చేస్తామని హామీ ఇచ్చారు. స్వర్ణముఖి సిస్టం ఆయకట్టు మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో శ్రద్ధగా చదువుకుని మంచి భవిష్యత్తులో స్థిరపడాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరు మధు నాయుడు మాట్లాడుతూ గొప్ప గొప్ప మేధావులంతా ఒకప్పు డు పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి చదివి ఉన్నత విద్యను అభ్యసించడం వల్ల ప్రపంచ స్థాయి ప్రతిభను సంపాదించుకున్నారని వెల్లడించారు. మండల కేంద్రమైన పెళ్ళకూరులో కూటమి ప్రభుత్వం సాయంతో జూనియర్ కళాశాల, హాస్టల్ వసతి, గురుకుల పాఠశాల నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గాలి రాజేష్ నాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

మా కలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2020/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# భూమన ఆరోపణలు కల్తీ నెయ్యి కేసు తప్పుదోవ పట్టించేందుకే

## వైఎస్ జగన్ గోమాంసం తినే మాట వాస్తవం కాదా..?

## -ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, స్వర్ణసాగరం ఏప్రిల్ 16

తిరుమలలో కల్తీ నెయ్యి కేసు తప్పుదోవ పట్టించేందుకే టీటీడీ మాజీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి గోశాలలో వంద గోవులు మరణించాయని ఆరోపణలు చేస్తున్నారని... మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విదేశాలకు వెళ్లినపుడు గోమాంసం తినేమాట వాస్తవం కాదా..? అంటూ శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుపతిలోని టీటీడీ గోశాలలో ఇటీవల కాలంటో వంద గోవులు మరణించాయని భూమన కరుణాకర్‌రెడ్డి ఎలా చెప్పగలుగుతున్నారని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ప్రశ్నించారు. భూమన చెప్పే మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయన్నారు. గోవులు ఒకవేళ మరణించి ఉంటే... అందులో భూమన కరుణాకర్ రెడ్డి హస్తం ఉండొచ్చని సుధీర్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. నాస్తికుడైన భూమన మతం, కులం ఏదో చెప్పాలని సుధీర్ రెడ్డి నిలదీశారు. రాజకీయ లబ్ది కోసమే టీటీడీ గోశాలలో గోవులు మరణించాయని భూమన అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు. గోశాల గురించి భూమన కరుణాకర్ రెడ్డికి కానీ... వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కానీ అర్హత లేదన్నారు. భూమన నాస్తికుడనీ... జగన్ క్రిస్టి యన్ అనీ సుధీర్ రెడ్డి చెప్పారు. వైసీపీ హయాంలో గోశాల పేరుతో రూ.700కోట్లుకు పైగా కేంద్ర ప్రభుత్వం నుంచి జగన్మోహన్‌రెడ్డి నిధులు తీసుకున్న మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. కడప జిల్లాలో గోశాల ఏర్పాటు చేస్తామని జగన్మోహన్ రెడ్డి నిధులు కాజేశారని సుదీర్ రెడ్డి ఆరోపించారు. ఈ నిధుల దుర్వినియోగంపై



విచారణ జరపాలని సుధీర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వ పాలన సవ్యంగా సాగుతుంటే... ఓర్వలేక అలజడి సృష్టించేం దుకు సున్నిత విషయాలపై వైసీపీ నేతలు ప్రజలను రెచ్చగొడు తున్నారని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ పాలన ఎంతో బాగా చేస్తున్నారని సుధీర్ రెడ్డి కితాబిచ్చారు. ప్రజల విశ్వాసాలు, మనోభావాలతో ఆడుకోవడం వైసీపీ నేతలకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. వైసీపీ నేతల ఆరో పణలు ఎవరూ నమ్మకూడదని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుదీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తిరుమల శ్రీవారు ఎంతో శక్తివంతమైన దేవుడని... అసత్య ఆరోపణలు చేసే వైసీపీ నేతలకు భవిష్యత్తులో ఆయనే తగిన గుణపాఠం చెబుతారని సుధీర్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నేత రంగినేని చెంచయ్యానాయుడు, నాగమల్లి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

"ఇందుకూరుపేట బిట్టు2 సచివాలయ భవనానికి

## స్థలదాత పేరు పెట్టాలని ఎమ్మెల్యేకు వినతి"

సానుకూలంగా స్పందించారన్న బిజెపి మండల అధ్యక్షులు కైలాసం'



ఇందుకూరుపేట స్వర్ణసాగరం ఏప్రిల్ 16

ఇందుకూరుపేట బిట్టు 2 సచివాలయానికి స్థలదానం చేసిన కైలాసం సుజాతమ్మ సుబ్రహ్మణ్యం రెడ్డి భవనం పేరు పెట్టాలని గతంలో తాము విజ్ఞప్తి చేసిన దృష్ట్యా పరిశీలించాలని మండల బిజెపి అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ విషయమై శాసనసభ్యురాలు ప్రశాంతి రెడ్డిసంబంధిత పంచాయతీ ఆమోదం ఆ తర్వాత జిల్లాపంచాయతీ అధికారుల అనుమతులు పొందాలని సూచించినట్లు బిజెపి నేత తెలిపారుబిజెపి నేత తెలిపారు ఈ ప్రక్రియ రూపకల్పన ద్వారా సచివాలయానికి కైలాసం సుజాతమ్మ సుబ్రహ్మణ్యం రెడ్డి పేరుతో నామకరణానికి సులువుతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయమై శాసనసభ్యురాలు సానుకూలంగా స్పందించడం పట్ల బిజెపి అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## మారియమ్మన్ మహా కుంభాభిషేకం

## పాల్గొన్న ఎమ్మెల్యే గురజాల



గుడిపాల స్వర్ణసాగరం ఏప్రిల్ 16

గుడిపాల మండలంలోని గొల్లమడుగు గ్రామపంచాయతీ చింతగుంటూరు గ్రామం నందు నూతనంగా నిర్మించిన గ్రామ దేవత మారియమ్మ దేవస్థానం నందు బుధవారం నిర్వహించిన మహా కుంభాభిషేక కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు ఆలయ పూజారులు గ్రామస్తులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయంలో అమ్మవారి దర్శనం కల్పించారు అనంతరం చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ మరియమ్మ ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదేవత ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్ధించినట్లు ఆయన తెలిపారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు రాష్ట్ర తెలుగు అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు కూటమి ప్రభుత్వ నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీనివాస ఉదాశిపురం గ్రామం నుండి తిరుపతి సర్వీసు

## ఆర్టీసీ బస్సు పునః ప్రారంభం

రేణిగుంట స్వర్ణసాగరం ఏప్రిల్ 16





రేణిగుంట మండలం శ్రీనివాస ఉదాశిపురం గ్రామం నుండి తిరుపతి వరకు ఆర్టీసీ బస్సు సర్వీ సును గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిపివేయగా దానిని ఇప్పటి నియోజకవర్గ శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశంతో ఆర్టీసీ అధికారులు పునః ప్రారంభించారు. ఎమ్మెల్యే సూచ న మేరకు రేణిగుంట మండల అభివృద్ధి అధికారి విష్ణు చిరంజీవి, ఆర్టీసీ డిపో మేనేజర్, ట్రాఫిక్ సూపర్వైజర్, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీచిన్నారెడ్డి, మాజీ తుడ డైరెక్టర్ టిడిపి సీనియర్ నాయకులు పిడికిటి మునస్వామి నాయుడు, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు పి ఉదయ్ కుమార్ రెడ్డి, పార్టీ నాయకులు రామస్వామి, సుధాకర్ నాయుడు, క్రాంతి చైతన్య, కోదండరామిరెడ్డి, శంకర్ రెడ్డి తదితరుల తోపాటు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మా గురువు మా దైవం దివంగత నేత తాళ్లూరి బాబు

## మండల కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమ




స్వర్ణసాగరం డోర్నకల్ ఏప్రిల్ 16

దివంగత నేత తాళ్లూరి బాబు మా గురువు, మా దైవం అని డోర్నకల్ మండల కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమ అన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, ఆదేశాల మేరకు బుధవారం డోర్నకల్ మండలం చాపల తండా, ఉయ్యాలవాడ, గుర్రాలకుంట తండ గ్రామాలలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో ఒక గ్రామం నుండి మరో గ్రామానికి జాతీయ జెండాను అందిస్తూ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్లూరి హనుమ మాట్లాడుతూ దివంగత నేత తాళ్లూరి బాబు దగ్గర రాజకీయ వనమాలు నేర్చుకున్న మాని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాలంటే బిఆర్ఎస్ పార్టీలో ఉండాలని, ఆ పార్టీలో ఉంటేతప్ప సంక్షేమ పథకాలు అందేవికావని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు వస్తున్నాయన్నారు. ఉయ్యాలవాడ గ్రామంలో 45 లక్షలతో సిసి రోడ్లు, వేసేమన్నారు. పకీరతండా, నుంచి ఉయ్యాలవాడ గ్రామం వరకు 7 కోట్లతో త్వరలో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో డోర్నకల్ సీరోలు మండల ఇంచార్జ్ కాలం రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసం శేఖర్, తాళ్లూరి రామయ్య, నరసింహ, గ్రామ పార్టీ అధ్యక్షులు జావాజీ రామారావు, బావు సింగ్, లక్ష్మణ్, బండి ఉదయ్ , కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు..

## టిటిడి కళ్యాణ మండపం

## పనులు త్వరగా ప్రారంభించండి

టిటిడి ఈఓ శ్యామలరావును కోరిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



సత్యవేడు స్వర్ణ సాగరం ఏప్రిల్ 16

సత్యవేడులో టిటిడి కళ్యాణ మండపం పనులు త్వరగా ప్రారంభించాలని టీటీడీ ఈవో శ్యామలరావును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. బుధవారం మధ్యాహ్నం తిరుపతిలోని టిటిడి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌కు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేరుకొని టిటిడి ఈఓ శ్యామలరావుకు ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడులో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించడంతో పాటు పది రోజుల క్రితం భూమిని జాయింట్ సర్వే కూడా చేశామన్నారు. టిటిడి కళ్యాణ మండపం నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేస్తే తన ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే ఆదిమూలం టిటిడి ఈఓకు విన్నవించారు. తన విజ్ఞప్తికి టిటిడి ఈఓ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు.

## సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

## ఎంపీడీవో బాలాజి నాయక్



నాగలాపురం స్వర్ణసాగరం ఏప్రిల్ 16:

ఎస్.సి కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాల కోసం అర్హులైనవారు ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని నాగలాపురం ఎంపీడీవో బాలాజినాయక్ తెలిపారు. బుధవారం నాగలాపురం ఎంపీడీవో కార్యాలయంలో బాలాజీ నాయక్ మాట్లాడుతూ 21 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలు కలిగిన ఎస్.సి, ఎస్.టి వర్గాలు చెందిన వారు ఎస్.సి. కార్పొరేషన్లో రుణాలను పొందవచ్చని అన్నారు. ఈ ధరఖాస్తు ఏప్రిల్ 14 వ తేది ప్రారంబమైందని, మే 10 వతేది లోపు ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. సబ్సిడి రుణాలు ధరఖాస్తు చేసుకున్న వారిని బ్యాంకులో ఇంటర్వ్యూల్ నిర్వహించిన అనంతరం అందులో ఎంపిక చేసిన వారికి రుణాలు మంజూరు చేస్తామన్నారు.

## జడ్పీ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి

కనిగిరి స్వర్ణసాగరం ఏప్రిల్ 16




కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలం ఇమ్మడి చెరువు జడ్పీ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు శ్యామల కాశిరెడ్డి సహకారం తో నిర్మించరు. ఈ కార్యక్రమలో కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి పాఠశాల విద్యార్థులతో కలసి ఆయన మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సినీ యాక్టర్ పృథ్వి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ రథముపై భక్తులకు దర్శనం ఇచ్చిన గణనాథుడు

స్వర్ణసాగరం కాణిపాకం, ఏప్రిల్ 16





స్వర్ణరథంపై భక్తులకు దర్శనం ఇచ్చిన గణనాథుడు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం నందు బుధవారం సంకటహర చతుర్థి సందర్భంగా ఉదయం 11 గంట లకు, సాయంత్రం 6 గంటలకు వైభవంగా సంకటహర గణపతి వ్రతం సాయంత్రం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు, అనంతరం రాత్రి వైభవంగా ఆలయ మాడా వీధుల్లో స్వర్ణరథోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈ.వో పెంచల కిషోర్, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదం దపాణి, వాసు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జర్నలిస్ట్ మారెడ్డి నాగేందర్ రెడ్డికి సన్మానం



స్వర్ణసాగరం డోర్నకల్ ఏప్రిల్ 16

ఉత్తమ జర్నలిస్టుగా అవార్డు పొందిన మా రెడ్డి నాగేందర్ రెడ్డిని డోర్నకల్ పట్టణం ప్రముఖులు ఘనంగా సన్మానించారు. బుధవారం స్థానిక జైన్ భవన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మా రెడ్డి నాగేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కాల సుమేర్ జైన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం మాట్లాడుతూ మా రెడ్డి నాగేందర్ రెడ్డి జర్నలిస్టుగా డోర్నకల్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ వక్కంతుల అప్పారావు, కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు హరికృష్ణ, మైనార్టీ నాయకులు ఖాదర్ బాబా, కాంగ్రెస్ నాయకులు సౌదం మహేష్, ఎస్ వెంకటేశ్వర్, మల్ల అనిల్, తారాచంద్, బుద్ధిస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు మాణిక్యరాజు, పుల్లారావు, తదితరులున్నారు.

## స్కూల్ పిల్లలతో వెళుతున్న ఆటో బోల్తా

## ఇరువురికి గాయాలు

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 16



బంగారు పాలెం మండల పరిధిలోని చిత్తూరు -పలమనేరు నేషనల్ హైవే సర్వీస్ రోడ్డు చరణ్ దాబా సమీపంలో పాలేరు గ్రామానికి చెందిన షణ్ముగం అను అతనికి చెందిన ఆటో 03 15 53 నెంబర్ గల ఆటోలో బంగారుపాల్యం హై స్కూల్ నుంచి, భవిత స్కూల్ నుంచి, చైతన్య స్కూల్ నుంచి పిల్లలను ఆటోలో వాళ్ల గ్రామానికి తీసుకుని వెళుతూ ఉండగా మార్గమధ్యలో బుధవారం మధ్యాహ్నం 1.10 గంటలకి ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తాపడటంతో ఆటోలో ఉన్న పాలమాకులపల్లి గ్రామానికి చెందిన ప్రకాష్ కుమారుడు యువతేజ్, 11 సం ఇతను భవిత స్కూల్ నందు మూడవ తరగతి చదువుతున్నాడు. ఇతనికి ప్రమాదంలో ఎడమ కాలుకు బలమైన రక్త గాయం అయినది. అలాగే పాలేరు గ్రామానికి చెందిన సౌమ్యశ్రీ వయస్సు 14 సంవత్సరాలు అను పాపకి కుడి చెవి, కాళ్లు చేతులు కు రక్త గాయం అయినది. ఇరువురిని బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం చిత్తూరు కు తీసుకెళ్లడమైనది ఈ ప్రమాదానికి కారణమైన షణ్ముగం పై కేసు నమోదు చేయడం అయింది. ఈ కేసు బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ ఏఎస్సై .రామచంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్‌సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు

# పొట్టి శ్రీరాములు చేసిన త్యాగలు మరువలేనివి

## కలెక్టర్ తమిమ్ అన్సారియా



**కనిగిరి స్వర్ణసాగరం ఏప్రిల్ 16**

తెలుగు ప్రజల గౌరవం కోసం, హక్కుల కోసం, తెలుగు వారి భవిష్యత్తు కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని మనం ఎప్పటికినీ మరచిపోలేమని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కనిగిరిలోని ఎంబిఆర్ కళ్యాణ మండలంలో అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలను కనిగిరి ప్రాంతంలో ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రకాశం జిల్లాలోని కనిగిరి ప్రాంతానికి దగ్గరగా ఉన్నటువంటి పిసి పల్లి మండలం, పడమటి పల్లె గ్రామం అమరజీవి పొట్టి శ్రీరాములు పూర్వీకులది కావడం జిల్లా ప్రజల అదృష్టంగా భావించవచ్చన్నారు. ఆయన తెలుగు ప్రజల గౌరవం కోసం, హక్కుల కోసం, తెలుగు వారి భవిష్యత్తు కోసం వారు చేసినత్యాగాన్ని మనం ఎప్పటికినీ మరచిపోలేమన్నారు. ఏపీ పర్యాటక సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆయన చేసిన 58 రోజుల నిరాహార దీక్ష, ప్రాణ త్యాగం వలన కేంద్ర ప్రభుత్వం ఆనాడు తెలుగు వారికి ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.ఆయన భాషా కోసమే కాకుండా సామాజిక సమానత్వం కోసం అదేవిధంగా పేదల పక్షాన నిలిచి మహాత్మా గాంధీ స్ఫూర్తితో అనేక ఉద్యమాలు చేసి అణగారిన వర్గాల ప్రజల కోసమా పనిచేసి గాంధేయవాదిగా నిలిచిపోయారన్నారు. వారి స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచంలో మొదటి స్థానం లో నిలిపేందుకు స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను తీసుకు వచ్చి అన్నీ రంగా ల్లో ఆంధ్రపదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పేదరికంలేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు పి4 అనే వినూత్న కార్యక్ర మాన్ని దేశంలోనే మొట్టమొదటగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రెండు కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరినీ భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసి సాధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్నిదేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు సంకల్పంతో పనిచేసినప్పుడే అమరజీవి పొట్టిశ్రీరాములుకి మనమంతా నిజమైన నివాళులు అర్పించిన వారమౌతామన్నారు. కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్‌రావు, గిద్దలూరు శాసన సభ్యులు శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి, తదితరులు మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహార దీక్షచేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన అమరజీవి పొట్టి శ్రీరాములు ఈ ప్రాంత వాసులు కావడం ఎంతో సంతోషకరమన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడై, మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా దర్శి, వై పాలెం నియోజక వర్గాల ఇంచార్జీలు డా గొట్టిపాటి లక్ష్మీ, ఎరెక్షన్ బాబు, పలువురు, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వారసులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేక ప్రాంతాలనుండి వచ్చిన ఆర్య వైశ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ఆధ్వర్యంలో

### దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**స్వర్ణసాగరం డోర్నకల్ ఏప్రిల్ 16**

డోర్నకల్ పట్టణంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలా సుమెర్ జైన్, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోకూడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ వర్తించెల రైతుల సహకరించాలన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, డోర్నకల్ సిరోలు మండలాల ఇంచార్జ్ కాలం రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమ, మైనార్టీ నాయకులు ఖాదర్ బాబా, కాసం శేఖర్, ఏపీఎం శంకర్, రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## ఉత్తమ ఆదర్శ ఉపాధ్యాయులకు

# పదవి విరమణ సన్మానం

**వీకోట స్వర్ణసాగరం ఏప్రిల్ 16.**



చిత్తూరు జిల్లా వి.కోట మండలంలోని సి యల్లాగరం, మరియు వి కోట బాలికలు ఉన్నత పాఠశాలల్లో పనిచేయు ఉపాధ్యాయ దంపతులు డాక్టర్ కొఠారి వెంకటరత్నం, డాక్టర్ శాంత కుమారిలకు పదవీ విరమణ సన్మానకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు దామోదర్ నాయుడు ముఖ్య అతిథిగా చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ జి శ్రీనివాసులు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంప్రొఫసర్ డాక్టర్ జి. బాలసుబ్రమణ్యం, తిరుపతి యస్ వి లాకళాశాలవైస్ ప్రిన్సిపాల్ బుట్టి రామచంద్ర పాల్గొన్నారు. ఈసందర్భంగా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్ర మైనదని. సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులుఎంతో కృషి చేస్తున్నారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయ దంపతులు ముప్పై నాలుగు సంవత్సరాలనుండి అటు సాహిత్యరంగంలో కూడా ప్రతిభ చూపి మండలానికి మంచి పేరు తేవడం చాలా అనంద దాయకం అనితెలియజేసారు. పలువురు వ్యక్తులు వీరి సేవలను కొనియాడారు.మండలవిద్యాశాఖ అధికారులుతో పాటుగా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ సహదేవ నాయుడు, ప్రముఖ రచయిత్రి అరుణ కుమారి, రిటైర్డ్ వీకోట ఎంఈఓ అర్ముగం, ఆముదా రాణి అన్ని సంఘాల నాయకులు గంట మోహన్,. ఇలియాజ్ బాషా, మదన్ మోహన్ రెడ్డి, జనార్ధన రెడ్డి, జి వి రమణ, స్వామికన్నన్, జయప్ప అనిల్ కుమార్, కుమార్ నిర్మల, యస్ఎంసీ సభ్యులు, బాస్ రాష్ట్ర నాయకులు దొర స్వామి, శ్రీనివాస్‌లు మరియు అధిక సంఖ్యలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, గ్రామస్తులు పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు బంధు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

## టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 16**

రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు అతి తక్కువ వేతనంతో వెట్టి చాకిరి చేపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం వేతనం రూ 26,000 ఇవ్వాలని తదితర డిమాండ్లతో మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కార్మికులను కోరారు. హుజూర్ నగర్ మండలం బూరుగడ్డలో జరిగిన గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో రోషపతి పాల్గొని మాట్లాడుతూ ఇచ్చే తక్కువ వేతనంలో అధికారులు కోతలు పెట్టడం సరైనది కాదని వారికి పూర్తి వేతనం చెల్లించాలని చెల్లించని యెడల ఎంపిడిఓ ఆఫీస్ ముందు ధర్నాకి కార్మికులు సిద్ధమవుతారని హెచ్చరించారు. కేంద్ర బిజెపి ప్రభు త్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్రంలోని సంఘటిత అసంఘటిత రంగంలోని కార్మికులకు కనీస వేతన చట్టం తీసుకురావాలని ఉద్యోగ కార్మిక భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన ఐక్య పిలుపులో భాగంగా మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపుని విజయవంతం చేయాలని అన్ని వర్గాల కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి నాయకులు గుండెబోయిన వెంకన్న యాదవ్ గ్రామ పంచాయతీ కార్మికులు కస్తాల నాగరాజు వెంకటేశ్వర్లు సరిత రామారావు మేరీ వినోద్ కాటయ్య తదితరులు పాల్గొన్నారు.



## టిడిపికి కంచుకోటగా

# పర్చూరు నియోజకవర్గం

### అభివృద్ధి సంక్షేమ పథకాలలో పర్చూరు భేష్
### అభివృద్ధి, సంక్షేమానికి పూర్తి సహకారం
### హామీ ఇచ్చిన అన్ని పథకాలు అమలు చేద్దాం
### సీఎం పర్యటన విజయవంతం పట్ల ఏలూరికి అభినందనలు



**పర్చూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 16:**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య ఐటి మానవ వనరుల శాఖ మాత్యులు నారా లోకేష్ తో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బేటి అయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి సంక్షేమం తీరుతెన్నులు, పర్చూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పార్టీ నిర్మాణం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అన్ని రంగాలలో అగ్రగామిగా నిలవాలని, పర్చూరు రోల్ మోడల్‌గా నిలిపేందుకు కృషి చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ప్రభుత్వం నుంచి పర్చూరు నియోజకవర్గానికి తొలి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం పట్ల మంత్రి లోకేష్ ఎమ్మెల్యే ఏలూరిని అభినందించారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన పి4 పథకం అమలు చేసిన విధానం పట్ల ప్రశంసలు జలు కురిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి పలు సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో సీఎం చంద్రబాబు సమస్యలపై సానుకూలంగా స్పందించారని వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారని వివరించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ప్రధానంగా చిన్నగంజాం మోటుపల్లి సముద్ర తీర ప్రాంతంలో గ్రీన్ ఫీల్డ్ పోర్టు, ఓడల తయారీ పరిశ్రమ, నేషనల్ హైవేలను కలుపుతూ నూతన జాతీయ రహదారులు, నూతన మార్కెట్ యార్డుల నిర్మాణం, సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం, రెవిన్యూ డివిజన్ కార్యాలయం, ఆటోనగర్ నిర్మాణం, తదితర అంశాలపై మంత్రి లోకేష్‌తో ఎమ్మెల్యే ఏలూరి చర్చించారు. పర్చూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వివరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం

### ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ఏలూరి

**పర్చూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 16:**



ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత నిస్తున్నట్లు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి నేరుగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖ అధికారులు సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆయా స్థాయిలో లేకుంటే ఉన్నతాధి కారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజలకు మెరుగైన పాలన అందించాలన్నారు. ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించి సరైన సమయంలో పూర్తి చేయాలన్నారు. ఇంటింటికి త్రాగునీరు అందించేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఆదేశించారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయాలకతీతంగా సంక్షేమ అభివృద్ధి పనులు చేపడుతామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పని చేస్తుంది.

### కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జర్పుల బంటి నాయక్.



**స్వర్ణసాగరం డోర్నకల్, ఏప్రిల్ 16**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జర్పుల బంటినాయక్ అన్నారు. ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ రామచంద్ర నాయక్ ఆదేశానుసారం బుధవారం డోర్నకల్ మండలంలోని కొత్త దుబ్బతండ గ్రామపంచా యతీలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను కొత్తదుబ్బతండా గ్రామ పార్టీ అధ్యక్షులు జర్పుల బంటి నాయక్ ఆధ్వర్యంలో లబ్ధిదారులు వీర్య నాయక్ తండ బానోత్ సురేష్ 25 వేలు, కొత్త తండాకు చెందిన బి సరితకు 18 వేలు మంజూరైన చెక్కులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాదిమంది పేద మధ్యతరగతి ప్రజలకు ప్రతి సంవత్సరం సీఎం సహాయ నిధి ద్వారా చెక్కులు అందిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఉద్యమకారుల మండల అధ్యక్షుడు పర్షియా నాయక్, కొత్త దుబ్బ తండా మాజీ సర్పంచ్ అజ్మీరా లెనిన్ కుమార్, మండల నాయకులు బానోత్ రామనాయక్, ధరావత్ కుమార్, ధారావత్ శంకర్, బానోతు వెంకటయ్య, బర్మావత్ రవి, జర్పుల బిచ్చ, బానోత్ కుమార్, భూక్యా భద్రు, బానోత్ వాసు తదితరులు పాల్గొన్నారు.

## రాగిమానుపెంటలో ఓవర్ హెడ్ ట్యాంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 16 :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని రాగిమానుపెంట గ్రామంలో బుధవారం పూతలపట్టు శాసనసభ్యులు మురళి మోహన్ బంగారుపాళ్యం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి జయప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో 27 లక్షల 75 వేల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన వాటర్ హెడ్ ట్యాంక్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాగిమానుపెంటలో ఇంటింటి తిరిగి ప్రచారం చేస్తూ ప్రధాన సమస్యగా ఉన్న త్రాగునీటి సమస్యను గుర్తించారు. ఆనాడే ప్రజలకు ఇచ్చిన హామీని ఆయన ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే రాగిమానుపెంట దళితవాడలో ఓవర్ హెడ్ ట్యాంక్ ను తీసుకొచ్చిందని అన్నారు ఈ గ్రామానికి అవసరమైన మౌళిక సదుపాయాలు అన్ని మంజూరు చేస్తానని యువకులకు ఉద్యోగాలు కల్పిపిస్తానని గ్రామం లో అర్హులైన వారికీ ఎంత మందికైనా ఇండ్ల స్థలాలు ఇండ్ల నిర్మాణాలు చేపట్టెందుకు కాలనీ ఇండ్లు మంజూరు చేస్తానని లబ్దిదారులను ఎంపిక చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు అలాగే బంగారుపాళ్యం మండలం నుండి రాగిమానుపెంట వరకు తారు రోడ్డు పనులును త్వరలోనే ప్రారంభిస్తామని అలాగే మండలంలో ఏనుగుల సమస్యలు నెలరోజుల్లో పరిస్కరిస్తానని ఈ నీళ్ల ట్యాంకు నిర్మించి రాగిమానుపెంట గ్రామ పంచాయతీ కి కృషి చేస్తున్నా యూనిట్ ఇంచార్జి రామినేని బాలకృష్ణమ నాయుడు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం పరిశీలకులు శ్రీధర్, మండల ఎంపీడీఓ శ్రీధర్,సీఐ కత్తి శ్రీనివాసులు,చిత్తూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొక ప్రకాష్ నాయుడు, కొక హరి,చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్,శ్రీహరి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజినెస్

### ఇకపై కదిలే రైళ్లలోనూ ఎటిఎం సేవలు!



ఇండియన్ రైల్వే సరికొత్త ప్రయోగం చేపట్టింది. ఇకపై కదిలే రైళ్లల్లో కూడా ఎటిఎం సర్వీసును సెంట్రల్ రైల్వే ప్రయాణీకులకు అందుబాటు లోకి తెచ్చింది. ఇప్పటికే పంచవటి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయోగాత్మకంగా ఎటిఎం సర్వీసును ఏర్పాటు చేశారు. ట్రయల్ రన్‌ను అధికారులు పరిశీలించారు. ఈ ప్రయోగం విజయవంతమైతే దేశ వ్యాప్తంగా అన్ని రైళ్లలో ఎటిఎం సర్వీసులు రానున్నాయి. రైల్వే అధికారులు మాట్లాడుతూ %ూ% మొదటిసారిగా ముంబయిమన్మాడ్ పంచవటి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయోగాత్మకంగా ఏటీఎంను ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజూ నడిచే ఈ ఎక్స్‌ప్రెస్‌లో ఓ ప్రైవేట్ బ్యాంకుకు చెందిన ఎటీఎంను ఏసీ ఛైర్‌కార్ కోచ్‌లో ఏర్పాటు చేశామన్నారు. త్వరలో పూర్తిస్థాయిలో ఈ సదుపాయాన్ని ప్రయాణీకులందరికీ అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. పంచవటి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయోగాత్మకంగా దీన్ని ఏర్పాటు చేశామని, సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ స్వప్నిల్ నీలా తెలిపారు. కోచ్‌లో గతంలో తాత్కాలిక ప్యాంట్రీగా వినియోగించిన స్థలంలోనే ఏటీఎం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే రైలు ముందుకు వెళేటప్పుడు భద్రతా పరంగా ఇబ్బందులు లేకుండా షట్టర్ డోర్ అమర్చారనీ, దీనికి సంబంధించిన కోచ్‌లో కూడా అవసరమైన మార్పులు మన్మాడ్ వర్క్‌షాప్‌లో చేశామని స్పష్టం చేశారు. అయితే ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టర్మినల్ నుంచి మన్మాడ్ జంక్షన్ వరకు ప్రతిరోజూ పంచవటి ఎక్స్‌ప్రెస్ వెళుతుంది. దాదాపు 4 గంటల 30 నిముషాల్లో గమ్యస్థానానికి చేరుకునే ఈ రైలు ఆ మార్గంలో కీలకంగా ఉంది. అందుకే ముందుగా ఈ రైల్లో ప్రయోగాత్మకంగా ఏటీఎం సేవలను అధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. త్వరలోనే మిగతా మార్గాల్లో కూడా రైళ్లలో ఏటీఎం సేవలు అందించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### కాగ్నిజెంట్‌తో సిటిజన్స్ ఫైనాన్సియల్ భాగస్వామ్యం



అమెరికా కేంద్రంగా పని చేస్తోన్న ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ సిటిజన్స్ ఫైనాన్సీయల్ గ్రూప్ తమ ఆవిష్కరణల వేగవంగానికి కాగ్నిజెంట్‌లో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఆ సంస్థ ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ వ్యూహాన్ని అమలు చేయడానికి వీలుగా హైదరాబాద్‌లో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ఏర్పాటు చేసినట్టు ప్రకటించింది. దీనిని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంచనంగా ప్రారంబించారు. ఇది భారత్‌లోనే తన మొట్టమొదటి జీసీసీ అని సిటిజన్స్ ఫైనాన్సియల్ వెల్లడించింది. దీని ద్వారా 1,000 కంటే ఎక్కువ ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. కాగ్నిజెంట్ కొత్త జీసీసీ సెంటర్ ద్వారా ఎంటర్‌ప్రైజ్ టెక్ సామర్థ్యాలు, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ ప్లాట్‌ఫామ్‌లు, డేటా అనలైజ్, ఉత్పత్తి ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. నిజానికి ఇదొక ఇన్నోవేషన్ హబ్ మాదిరిగా పనిచేస్తుందన్నారు. సిటిజన్స్ బ్యాంక్, కాగ్నిజెంట్ చేతులు కలపడంతో, భారతదేశ జీడీపీకి 1 ట్రిలియన్ డాలర్లు అందించే మొదటి రాష్ట్రంగా అవతరించే లక్ష్యానికి తెలంగాణ దగ్గరగా ఉందని మంత్రి అన్నారు.

# రైతుల్ని వేధిస్తే తాటతీస్తా

## -ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హెచ్చరిక



**స్వర్ణసాగరం తొట్టంబేడు**

రైతుల్ని వేధిస్తే తాటతీస్తానని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హెచ్చరించారు. కేవీబీపురం మండలం గురుకులకండ్రిగకు చెందిన ఓ రైతు తన భూమిని మార్టిగేజ్ నుంచి తొలగించాలని తొట్టంబేడు సబ్ రిజిస్ట్రారు కార్యాలయం దరఖాస్తు చేసుకున్నాడు. కార్యాలయ సిబ్బంది సక్రమంగా స్పందించక పోవడంతో ఓ మధ్యవర్తి ద్వారా రూ.3,600 లంచం ఇచ్చాడు. అయినా వారు మార్టిగేజ్‌ను తొలగించలేదు. ఇంకా లంచం కావాలని డిమాండు చేయడంతో బాధితుడు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశాడు. శ్రీకాళహస్తి పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో బుధవారం ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరిస్తున్న శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వెంటనే తొట్టంబేడు సబ్ రిజిస్ట్రారు కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ సబ్ రిజిస్ట్రారు సుధాకర్‌తో చర్చించారు. మార్టిగేజ్ తొలగింపు కోసం లంచం తీసుకున్న మధ్యవర్తి గురించి ఆరా తీశారు. అంతటితో ఆగకుండా ఈ ఘటనపై రెవిన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్.వేంకటే శ్వర్‌కు ఫోన్ ద్వారా పిర్యాదు చేశారు. అనంతరం శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ... రైతుల్ని వేధిస్తే ఎంతటి వారైనా సహించ మన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పని చేస్తోందన్నారు. ఏ ప్రభుత్వ కార్యాలయంలో అయినా అధికారులు, ఉద్యోగులు లంచం అడిగితే తనకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు. లేదంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేయాలని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడకుండా విధులు నిర్వర్తించాలని ఆయన ఆదేశించారు. ఎవరైనా లంచం డిమాండు చేస్తే వారి పై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరిం చారు. కాగా బాధితుడు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసిన 15నిమిషాల వ్యవధిలోనే సబ్‌రిజిస్ట్రారు కార్యాలయం వద్దకు వెళ్లి స్వయంగా విచారణ చేసిన శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని పలువురు అభినందించారు. ప్రజాప్రతినిధి అంటే ఇలా ఉండాలంటూ కొనియాడారు. ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీతో ప్రభుత్వ అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఈ ఆకస్మిక తనిఖీలు ఇలాగే కొనసాగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎగిసిన వాణిజ్య లోటు
# మార్చిలో 21.5 బిలియన్లకు చేరిక



ప్రపంచ మార్కెట్‌లో భారత ఎగుమతులు డీలా పడటంతో మరోవైపు దిగుమతులు పెరగడంతో దేశ వాణిజ్య లోటు రికార్డ్ స్థాయిలో పెరుగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వాణిజ్యలోటు 14.05 బిలియన్ డాలర్లతో మూడు ఏళ్ల కనిష్ట స్థాయి వద్ద నమోదు కాగా.. తిరిగి మార్చిలో ఏకంగా 21.54 బిలియన్లకు ఎగిసింది. ఒక్క సారిగా దిగుమతులు పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. గడిచిన మార్చిలో భారత సరుకుల దిగుమతులు 11.3 శాతం పెరిగి 64.51 బిలియన్ డాలర్లకు పెరిగాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇవి ఫిబ్రవరిలో 50.96 బిలియన్లుగా నమోదయ్యాయి. 2025 మార్చిలో సరుకుల ఎగుమతులు మాత్రం 0.7 శాతం పెరిగి 41.97 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25లో స్థూల భారత ఎగుమతులు స్వల్పంగా 0.08 శాతం పెరిగి 437.42 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. మరోవైపు దిగుమతులు 6.62 శాతం పెరిగి రూ.720.24 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. "గతేడాది సరుకుల ఎగుమతు ల్లో పెరుగుదలను సాధించాము. ముఖ్యంగా పెట్రోలియం యేతర ఎగుమతులు ఎక్కువగా చోటు చేసుకున్నాయి. ఈ రంగం ఏకంగా 6 శాతం వృద్ధిని కనబర్చింది." అని వాణిజ్య మంత్రి త్వ శాఖ తెలిపింది. 2024-25లో బంగారం దిగుమతులు 58.01 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఇంతక్రితం ఏడాది 45.54 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

# ఐపిఎల్‌లో కనిపించని జోష్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) టి20 క్రికెట్ టోర్నమెంట్‌కు ఉన్న ఆదరణ అంతా ఇంతా కాదు. ప్రపంచంలోనే అత్యంత జనాదారణ కలిగిన క్రికెట్ లీగ్‌గా ఐపిఎల్ పేరు తెచ్చుకుంది. క్రికెట్‌లో ఎన్నో లీగ్‌లు ఉన్నా ఐపిఎల్‌కు ఉన్నా క్రేజ్ మరే లీగ్‌కు లేదంటే అతిశయోక్తి కాదు. ప్రతి ఏడాది జరిగే ఈ టోర్నమెంట్‌ను చూసేందుకు అభిమానులు ఎంతో ఆసక్తి చూపుతారు. దేశంలోని ప్రముఖ నగరాల్లో దాదాపు రెండు నెలల పాటు ఐపిఎల్ మ్యాచ్‌లు సందడి చేస్తాయి. హైదరాబాద్, ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, ఢిల్లీ వంటి నగరాల్లో జరిగే మ్యాచ్‌లకు ఉండే ఆదరణ మాటల్లో వర్ణించలేము. హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే ఐపిఎల్ మ్యాచ్‌కు అభిమానులు బ్రహ్మరథం పట్టడం అనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా ఉప్పల్ వేదికగా 9 మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈ సీజన్‌లో హైదరాబాద్‌లో ఇప్పటికే నాలుగు మ్యాచ్‌లు జరిగాయి. అయితే ఈసారి పేలవమైన ప్రదర్శనతో నిరాశ పరిచింది. నాలుగు మ్యాచుల్లో సన్‌రైజర్స్ రెండింటిలో పరాజయం చవిచూసింది. ఇక హైదరాబాద్ వేదికగా సాగిన మ్యాచ్‌లపై అభిమానులు పెద్దగా ఆసక్తి చూపించడం లేదనే చెప్పాలి. గతంలో ఉన్న జోష్ ఈసారి కనిపించడం లేదు. మ్యాచ్‌లను చూసేందుకు అభిమానులు స్టేడియానికి భారీగానే తరలివస్తున్నా ఒకప్పటి సందడి వాతావరణం మాత్రం లేదనే చెప్పాలి. సిక్సర్లు, ఫోర్లు కొట్టినా అభిమానుల నుంచి పెద్దగా స్పందన లభించడం లేదు. ఒకప్పుడూ అభిమానులు చేసే కేరింతలు, నృత్యాలు, కేకలతో మైదానంలో పండుగ వాతావరణం కనిపించేది. కానీ ఈసారి మైదానాల్లో హల్‌చల్ ఉండడం లేదు. దాదాపు ప్రతి మ్యాచ్ చప్పగా సాగిపోతోంది. కిందటి సీజన్‌లో హైదరాబాద్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, నితీశ్ కుమార్ రెడ్డి తదితతరులు విధ్వంసక బ్యాటింగ్‌తో అభిమానులను కనువిందు చేశారు. కానీ ఈసారి వారి బ్యాటింగ్‌లో అప్పటి జోష్ లేదు. ఇది కూడా క్రికెట్ ప్రేమీకులను నిరాశకు గురి చేసిన అంశంగా చెప్పలేదు. పంజాబ్‌తో జరిగిన కిందటి మ్యాచ్‌లో తప్పిస్తే హైదరాబాద్ బ్యాటర్లు తమ మార్క్ బ్యాటింగ్‌తో అలరించలేదు. పంజాబ్ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ పూర్వవైభవాన్ని సంతిరించుకోవడంతో రానున్న మ్యాచుల్లోనైనా అభిమానుల్లో కొత్త జోష్ నెలకొనే ఛాన్స్ ఉంది.

## ఒలింపిక్స్‌లో క్రికెట్?



లాస్ ఏంజిల్స్ 2028 ఒలింపిక్ క్రీడలలో క్రికెట్ రీఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మ్యాచ్‌ల వేదికలు కూడా ప్రకటించారు. 128 సంవత్సరాల తర్వాత క్రికెట్ ఒలింపిక్స్‌లో తిరిగి వస్తోంది. దీని కింద, పురుషులు, మహిళల విభాగాలలో ఆరు జట్లు ఒక్కొక్కటిగా పాల్గొని బంగారు పతకం కోసం పోటీపడనున్నాయి. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ నిర్వాహకులు ఏప్రిల్ 15న దక్షిణ కాలిఫోర్నియాలోని పోమోనాలోని ఫెయిర్‌గ్రౌండ్స్‌లో క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతాయని తెలిపారు. క్రికెట్ మ్యాచ్‌ల కోసం ఇక్కడ తాత్కాలిక స్టేడియం నిర్మించారు. ఒలింపిక్స్ తర్వాత ఈ స్టేడియం తొలగిస్తారు. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు క్రికెట్ వేదిక ప్రకటనపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ కూడా స్పందించింది. ఈ క్రీడల్లో క్రికెట్ విజయం కోసం అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీతో కలిసి పనిచేస్తానని ఐసీసీ చైర్మన్ జై షా అన్నారు. '2028లో లాస్ ఏంజిల్స్‌లో క్రికెట్ వేదిక ప్రకటనను మేం స్వాగతిస్తున్నాం. ఎందుకంటే ఇది ఒలింపిక్స్‌లో మన క్రీడను తిరిగి చేర్చే దిశగా ఒక ముఖ్యమైన అడుగు' అని షా అన్నారు. క్రికెట్ చాలా ప్రజాదరణ పొందిన క్రీడ అయినప్పటికీ, ఒలింపిక్స్‌లో టీ20 ఫార్మాట్‌లో ఆడించనున్నారు. సాంప్రదాయ సరిహద్దులను దాటి వెళ్ళడానికి ఇది ఒక గొప్ప అవకాశం అవుతుంది. ఇది కొత్త వీక్షకులను తీసుకువస్తుంది. ఒలింపిక్స్‌కు ఆరు జట్లను ఎలా ఎంపిక చేస్తారనేది ఇంకా నిర్ణయించలేదు. కానీ, ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్-5 జట్లు నేరుగా ప్రవేశించవచ్చని, ఒక జట్టు ఆతిథ్య అమెరికా నుంచి వచ్చే అవకాశం ఉందని అర్థం చేసుకోవచ్చు. గత కొన్ని సంవత్సరాలుగా, క్రికెట్ బహుళ క్రీడా ఈవెంట్లలో కనిపించింది. ఒలింపిక్స్‌కు ముందు, ఆసియా క్రీడలలో, ఇటీవల కామన్వెల్త్ క్రీడలలో క్రికెట్ మ్యాచ్‌లు జరిగిన సంతగి తెలిసిందే.

## స్పోర్ట్స్

### ఉత్కంఠ పోరులో సూపర్ విక్టరీ.. రికార్డు సృష్టించిన పంజాబ్



ఐపిఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ జట్టు మరో అరుదైన రికార్డు సృష్టించింది. కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుతో జరిగిన లోస్కోరింగ్ మ్యాచ్‌లో పంజాబ్ అనూహ్య విజయం సాధించింది. 112 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతాను కేవలం 95 పరుగులకే కుప్పకూల్చింది. దీంతో 16 పరుగుల తేడాతో పంజాబ్ ఘన విజయం సాధించింది. అయితే, ఐపిఎల్ లో ఇంత తక్కువ స్కోరు(111) చేసినా గెలుపొందిన తొలి జట్టుగా పంజాబ్ అరుదైన ఘనత సాధించింది. కాగా, గతేడాది కోల్ కతాపై 262 పరుగుల భారీ లక్ష్యాన్ని కేవలం 18.4 ఓవర్లలోనే పంజాబ్ ఛేదించింది. దీంతో ఒకే జట్టుపై అత్యధిక స్కోరును ఛేదించి.. అత్యల్ప స్కోరును కాపాడుకున్న జట్టుగా పంజాబ్ నయా రికార్డు నెలకొల్పింది. కాగా, నిన్న జరిగిన మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 15.3 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తర్వాత స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతాను పంజాబ్ బౌలర్లు 15.1 ఓవర్లలో 95 పరుగులకే కుప్పకూల్చి జట్టుకు అద్భుత విజయం సాధించి పెట్టారు. ఓపెనర్లు డికాక్ (2), సునీల్ నరైన్ (5)లు సింగిల్ డిజిట్ స్కోరుకే ఔటయ్యారు. కెప్టెన్ అజింక్య రహానె (17) కూడా నిరాశ పరిచాడు. అంగరిష్ రఘువంశీ (37) ఒక్కడే కాస్త మెరుగైన బ్యాటింగ్‌ను కనబరిచాడు. వెంకటేశ్ అయ్యర్ (7), రింకూ సింగ్ (2) విఫలమయ్యారు. రమణ్‌దీప్ సింగ్ (0), వైభవ్ అరోరా (0), హర్షిత్ రాణా (3) కూడా తేలిపోయారు. రసెల్ (17) కాస్త పోరాడినా ఫలితం లేకుండా పోయింది. పంజాబ్ బౌలర్లలో చాహల్ నాలుగు, జాన్సన్ మూడు వికెట్లు తీశారు.

# తెలుగు ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్ చెప్పిన పూజా హెగ్డే



ఒకప్పుడు టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే ఆ తర్వాత తెలుగులో అంతగా అవకాశాలని అందిపుచ్చుకోలేక పోయింది. దాదాపు స్టార్ హీరోలందరితో కలిసి నటించిన పూజా హెగ్డేకి ఇటీవలి కాలంలో టాలీవుడ్ ఆఫర్స్ లేవు. పూజా తెలుగులో సినిమా చేయక మూడేళ్లు అవుతుంది. పూజా హెగ్డేకి డీజే దువ్వాడ జగన్నాథం సినిమా మంచి గుర్తింపు తీసుకు రాగా, ఆ తర్వాత అల వైకుంఠపురములో అద్భుతంగా నటించి బుట్టబొమ్మగా అందరి మనసులలో నిలిచింది. పూజా నటించిన అరవిందస మేత వీరరాఘవ, మహర్షి లాంటి చిత్రాలు హిట్స్ కావడంతో పూజా టాలీవుడ్ టాప్ హీరోయిన్స్‌లో ఒకరిగా మారింది. అయితే మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ తర్వాత పూజా హెగ్డేకి ఒక్క హిట్ రాలేదు. రాధే శ్యామ్, ఆచార్య నిరాశ పరచగా డబ్బింగ్ మూవీ బీస్ట్ తో పాటు హిందీ సినిమాలు సర్కస్, కిసీకా భాయ్ కిసీకా జాన్, దేవా సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. దీంతో ఇప్పుడు మే 1న రిలీజ్ కాబోతున్న సూర్య రెట్రో సినిమాపై బోలెడన్ని ఆశలు పెట్టుకుంది. పూజా రెట్రో చిత్రంతో పాటు విజయ్‌తో జన నాయగన్ చిత్రంలో నటిస్తుంది. –కాంచన 4 లోనూ నటిస్తుంది. మరోవైపు – కూలీలో స్పెషల్ సాంగ్ చేసింది. అలాగే ఓ హిందీ మూవీలో కూడా నటిస్తుంది. ఇప్పుడు పూజా చేతిలో చాలానే సినిమాలు ఉన్నాయి. అయితే మే 1 రిలీజ్ కాబోతున్న రెట్రో మీద చాలా ఆశలు పెట్టేసుకుంది. ఈ సందర్భంగా టీమ్ లో అందరికంటే ముందుగా తెలుగు ప్రమోషన్లు మొదలుపెట్టింది బుట్టబొమ్మ. ఈ క్రమంలో పూజా హెగ్డేకి టాలీవుడ్‌లో ఎప్పుడు సినిమా చేయబోతున్నారన్న ప్రశ్న ఎదురైంది. దానికి సమాధానంగా అల వైకుంఠపురములో సినిమాలో చెప్పినట్లుగా నేను గ్యాప్ తీసుకోలేదు.. వచ్చింది. నేను ఏదైనా డిఫరెంట్ గా, కొత్తగా చేయాలని అనుకుంటున్నా. చాలా కథలు విన్నాను కానీ.. ఇప్పటివరకూ నాకు ఏదీ అంతగా కనెక్ట్ కాలేదు. ఈసారి నేను చేసే సినిమా తప్పకుండా బాగుండాలని, వైవిధ్యంగా ఉండాలని అనుకుంటున్నాను అని పేర్కొంది. అయితే త్వరలో పూజా ప్రేమ కథా చిత్రంతో తెలుగు ప్రేక్షకులని పలకరించనుంది. తెలుగు ప్రేక్షకులు తనను ఎంతో ఆదరించారని, హైదరాబాద్ ని సొంత ఇల్లులా ఫీలవుతానని కూడా చెప్పుకొచ్చింది. మూడేళ్ల తర్వాత పూజా తెలుగు ప్రేక్షకులని పలకరించనుందని తెలిసి ఫ్యాన్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు.

# పూరి సేతుపతి ప్రాజెక్ట్‌లో రాధికా ఆప్టే

టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పూరిసేతుపతి అంటూ ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. 'పూరి కనెక్ట్స్' బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ నటి టబు ముఖ్య పాత్రలో నటించబోతున్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించింది. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి మరో కథానాయిక పేరు వినిపిస్తుంది. ఈ మూవీలో బాలీవుడ్ కథానాయిక రాధికా ఆప్టే నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే రాధికా విజయ్‌కి జోడిగా నటిస్తుందా లేదా విలన్ పాత్రలో నటిస్తుందా తెలియాల్సి ఉంది. దర్శకుడు పూరి జగన్నాథ్, నటి చార్మి కౌర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తుండగా.. ఈ చిత్రంలో విజయ్ సేతుపతిని ఇంతకు ముందెన్నడూ చూడని పాత్రలో చూపించనున్నట్లు పూరి జగన్నాథ్ ప్రకటించారు. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది జూన్‌లో ప్రారంభమవుతుందని సమాచారం. 2012లో ధోని చిత్రంతో తమిళంలోకి అడుగుపెట్టిన రాధికా ఆప్టే ఆ తర్వాత కబాలి, బాలకృష్ణ లెజెండ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది.






# బ్లాక్ బస్టర్ సినిమాకు రూ.1 రెమ్యునరేషన్ తీసుకున్న మనోజ్ బాజ్‌పాయ్

అగ్ర దర్శకుడు రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన ఆల్ టైం క్లాసిక్ చిత్రాలలో సత్య ఒకటి. ఈ సినిమాలో జేడీ చక్రవర్తి, మనోజ్ బాజ్‌పాయ్ కథానాయకులుగా నటించగా– ఊర్మిళ మతోండ్కర్, షెఫాలీ షా హీరోయిన్‌లుగా నటించారు. ముంబై మాఫియా గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం 1998లో జులై 3న విడుదలై సంచలన విజయం అందుకుంది. అప్పటివరకు మూసధోరణి కథలతో నెట్టుకోస్తున్న బాలీవుడ్‌కి అసలైన సినిమాను పరిచయం చేసింది. అంతేకాకుండా ఆరు ఫిల్మ్‌ఫేర్ అవార్డులను సొంతం చేసుకుని సత్తా చాటింది. ఉత్తమ సహాయ నటుడిగా మనోజ్ బాజ్‌పాయ్ జాతీయ అవార్డును గెలుచుకున్నారు. అయితే తన కెరీర్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచిన సత్య సినిమాకు మనోజ్‌కేవలం ఆర్జీవీ నుంచి రూ.1 మాత్రమే పారితోషికంగా తీసుకున్నాడంట.. ఈ విషయాన్ని ప్రముఖ దర్శకుడు, నిర్మాత హన్సల్ మెహతా ఒక ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చాడు.



# 'స్పిరిట్' సెట్స్‌లోకి ప్రభాస్ అడుగుపెట్టేది అప్పుడే.!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బడ్జెట్‌తో రానున్న ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది ఈ చిత్రం అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీకి సంబంధించి ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఏడాది చివరిలో 'స్పిరిట్' సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి మరో అప్‌డేట్ వచ్చింది. ప్రభాస్ ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్‌లను పూర్తి చేసిన తర్వాతే సందీప్ రెడ్డి స్పిరిట్‌లో జాయిన్ కాబోతున్నట్లు తెలుస్తుంది. స్పిరిట్ షూటింగ్ మొత్తం 120 రోజులకు పైగా జరగనుందని, అందులో 90 రోజులకు పైగా ప్రభాస్ పాల్గొననున్నారని సమాచారం. ఈ సినిమా కోసం ప్రభాస్ జిమ్‌లో తీవ్రంగా వర్కవుట్ చేస్తూ కొత్త లుక్‌ను సిద్ధం చేస్తున్నారట. ఇప్పటివరకూ చూడని ప్రత్యేకమైన లుక్‌లో ఆయన ఈ చిత్రంలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తాజాగా అమెరికాలో జరిగిన ఓ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. స్పిరిట్ సినిమా షూటింగ్‌ను మెక్సికోలో జరుపబోతున్నట్లు ప్రకటించాడు. ఇంతకంటే ఏం అప్‌డేట్ ఇవ్వలేమని తెలిపాడు.



# శ్రీలీలతో స్టెప్పులు.. అతని జన్మ ధన్యమైందంటున్న నెటిజన్స్!

టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తోన్న హీరోయిన్ శ్రీలీల. ఇటీవల నితిన్ సరసన రాబిన్‌హుడ్ చిత్రంతో ప్రేక్షకులను పలకరించింది. వెంకీ కుడుముల డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఊహించిన స్థాయిలో రాణించలేకపోయింది. అయితే శ్రీలీల ప్రస్తుతం మాస్ మహారాజా రవితేజతో రెండోసారి జతకట్టింది. మాస్ జాతర పేరుతో వస్తోన్న మూవీలో హీరోయిన్‌గా కనిపించనుంది. గతంలో ధమాకా చిత్రంలో రవితేజ సరసన శ్రీలీల నటించిన సంగతి తెలిసిందే. అయితే శ్రీలీల డ్యాన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పుష్ప–2 కిస్సిక్ సాంగ్‌తో అభిమానులను ఓ ఊపు ఊపేసింది. హీరోలతో పోటీ పడి మరి తన స్టెప్పులతో అదరగొడుతుంది. శ్రీలీలతో డ్యాన్స్ చేయడమంటే మామూలు ఎనర్జీ సరిపోదు అనేలా స్టెప్పులతో ఆలరిస్తుంది. అలా సరదాగా స్టెప్పులతో అదరగొట్టిన ఈ ముద్దుగుమ్మ డ్యాన్స్ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇంతకీ ?అదేంటో చూసేయండి. అయితే తాను సరదాగా డ్యాన్స్ చేసిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఓ ఈవెంట్‌కు వెళ్లిన ముద్దుగుమ్మ బయటికి వస్తున్న సమయంలో అక్కడే ఉన్న సెక్యూరిటీ గార్డ్‌తో ఓ బాలీవుడ్ పాటకు కాలు కదిపింది. దీనికి సంబంధించిన వీడియోను ఓ నెటిజన్స్ ట్విటర్‌లో పోస్ట్ చేశాడు. శ్రీలీలతో డ్యాన్స్ చేయడం అతని జీవితంలో మరిచిపోలేదని రాసుకొచ్చింది. ఈ క్షణాలు అతని జీవితాంతం గుర్తు పెట్టుకుంటాడని పోస్ట్ చేశాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. ఇక శ్రీలీల సినీ కెరీర్ విషయానికొస్తే.. కన్నడ చిత్రం కిస్ (2019)తో శ్రీలీల మరపురాని అరంగేట్రం చేసింది. పెళ్లి సందడి (2021)లో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల.. భగవంత్ కేసరి (2023), స్కంద (2023), ఆదికేశవ (2023), గుంటూరు కారం (2024) చిత్రాల జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసపెట్టి సినిమాలు చేస్తోంది.

